అమృతాంజనము
అన్ని
దివ్యామృతము
INRUTANJAN

ఆంధ్రపత్రిక

ప్రెసిడెంట్
పౌడరులో
హారాయిల్, స్నో
టాల్కంపౌడర్
బాలామంబువి
RATHOD TRADING CO., MADRAS-1

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 333 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 9-3-1957 Reg. No. M. 1118 4 పేజీలు 1 అణా

బి. జి. ఖేర్ అస్తమయం

హృద్రోగంవల్ల పూనా ఆసుపత్రిలో

నిరాడంబర నాయకుడు

గాంధీజీకి సన్నిహితుడు



ప్రముఖ విద్యావేత్త

నిర్దుష్టమైన జీవితం

బొంబాయి, మార్చి 8: ప్రఖ్యాత కాంగ్రెసు నాయకుడు, విద్యావేత్త డా॥ బి. జి. ఖేర్ నేటి ఉదయం 7-30 కు పూనాలోని కోయాజీ ఆసుపత్రిలో హృద్రోగంవల్ల మరణించారు. సాయంత్రం 4 గంటల తర్వాత అంత్యక్రియలు జరుపుతారు.

ఈవార్త వినగానే ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలపైనా పతాకాన్ని దించివేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. నేడు ప్రభుత్వ కార్యాలయాల సన్నిధిని మూసివేశారు.

డా॥ ఖేర్, గాంధీజీకి చాలా సన్నిహితుడైన అనుచరులు—చాలా నిరాడంబరుడైన నాయకుడు - బొంబాయి ముఖ్యమంత్రిగా, బ్రిటన్‌లో భారత హైకమీషనరుగా, భారత ప్రభుత్వ భాషా విచారణ సంఘ అధ్యక్షులుగాకూడా పనిచేశారు.

డా॥ ఖేర్, ఉబ్బసం మూలాన బాధపడ్తూ కోయాజీ ఆసుపత్రిలో చేరారు. ఫిబ్రవరి 18 నుంచి అక్కడే ఉండి విశ్రాంతి పుచ్చుకుంటున్నారు.

ఇవ్వాళ ఉదయం నిద్రలేచి మామూలు పనులన్నీ చేసుకున్నారు. ఆరోగ్యం గానే ఉన్నట్లు కనపడ్డారు. కాని 7.35 కు అకస్మాత్తుగా ఊపిరి పీల్చడం కష్టమై కొద్ది నిముషాల్లో [illegible]

డా॥ ఖేర్ కు [illegible] ఆయన భార్య అక్టోబరు 1954 లో పోయారు. వారిని అగ్నికి సమర్పించిన తోటనే వారికు కూడా అగ్ని సంస్కారం జరగాలని డా॥ ఖేర్ అభిమతం.

ఆయన మరణవార్త వినగానే మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్ గిరికర్, శ్రీ యస్. వి. గాడిల్, శ్రీ యస్. యం. జోషి మొదలైన పెద్దలతో సహా అసంఖ్యాక ప్రజలు ఆసుపత్రికి వచ్చారు.

డా॥ ఖేర్ కార్యదర్శి ఇలా చెప్పారు. వారు ఆరోగ్యంగానే ఉన్నారు. నిన్న అనేకులు మిత్రులు వచ్చి ఆయనతో సంభాషించారు. ఈ ఉదయం కూడా వారు అనారోగ్యంగా ఉన్నట్లు కనపడలేదు. కాని వైద్యసహాయం వచ్చేలోపలే మరణించారు.

డా॥ బాల్ గంగాధర్ ఖేర్ 1888 లో జన్మించారు. 1912 లో న్యాయవాదిగా సమాదయ్యారు. 1922 నుంచీ రాజకీయాల్లో పనిచేస్తున్నారు. 1930 లో, 32 లో 37 లో 40 లో, 42 లో కారా గృహవాసం అనుభవించారు. అదివారుల సేవామండలిని స్థాపించారు. అనాథ సేవా సంస్థలతో, బొంబాయి విశ్వవిద్యాలయంలో వారికి సన్నిహిత సంబంధం ఉంది. 1937-39 లోనూ 1946-47 లోనూ బొంబాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

దక్షిణాఫ్రికాలో కాల్పులు

జోహానెస్‌బర్గ్, మార్చి 7: పట్టణ పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఆఫ్రికన్ల శిబిరాలలో పోలీసులు కాల్పులు సాగించారు.

బస్సులను బహిష్కరించాలనే ప్రతిపాదనను చర్చించడానికి జరిగిన ఆఫ్రికన్ల సభలో తగాదా జరిగింది. అక్కడ చేరిన పోలీసులపైన రాళ్లు గువ్వారుట. 12 మంది ఆఫ్రికన్లకు గాయాలు తగిలినట్లు యాయనీ, ఒక్క ఆఫ్రికన్ మాత్రమే తుపాకి దెబ్బ తిన్నాడనీ పోలీసులు అంటున్నారు.

తెల్లవారి కార్లపైకూడా ఆఫ్రికన్లు రాళ్లు విసిరారట.

నల్లవానితో మాట్లాడితే అహంకారం

అలబామా, మార్చి 7: రైల్వేవిశ్రాంతి శాలలో తెల్లవారికోసం ప్రత్యేకించిన స్థానంలో కూర్చున్న ఒక నల్లమనిషితో మాట్లాడుతున్నందుకుగాను, ఒక తెల్లవానిపైన కొందరు తెల్లవాళ్లు చెయ్యిచేసుకున్నారు.

ఈ మత గురువును లోపలికి పోనివ్వక రైలుకే రానివ్వక తిప్పలు పెట్టారట.

కొంతకాలం క్రిందట ఈ మతి గురువుకు సంబంధించిన చర్చిని తెల్లవారు రేవి బాంబులు వేసి నాశనం చేశారు.

కాశ్మీర్ పైమన సౌమ్యవైఖరి బలహీనత అనుకోరాదు

దురాక్రమణ జరిగితే తగిన జవాబు

ఇస్తామని మీనన్ హెచ్చరిక

బొంబాయి, మార్చి 7: కాశ్మీర్ విషయంలో భారతదేశం మొత్తగా వ్యవహరించడం బలహీనతచేత కాదని, శాంతిని కోరి అని, ఈ విషయాన్ని సర్వప్రపంచము గ్రహించడం ఉచితంఅని శ్రీ కృష్ణమీనన్ నేడు ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ స్పష్టంగా ప్రకటించారు.

కాశ్మీర్ వ్యవహారంలో ఆదినుంచీగూడా భారతదేశం మెత్తగా వ్యవహరిస్తూ వచ్చింది. కాని అందుకు బలహీనత ఎంతమాత్రం కారణం కాదు. రక్తపాతంలో భారతదేశానికి విశ్వాసంలేదు. అట్లానే అయితే, అదిలోనే మన సైన్యాలు కాశ్మీర్‌నుంచి దురాక్రమణదారుల్ని పూర్తిగా పారద్రోలి వుండేవి. కాని శాంతినికోరి, రక్తపాతంవద్దనుకొని, భారతదేశం సమితిదగ్గరకు వెళ్లింది. శాంతిని, స్నేహాన్ని ఆకాంక్షించి వెళ్లింది అని చెప్పారు.

భారతదేశం యుద్ధోన్మాది దేశం కాదని శ్రీ మీనన్ ఈ సందర్భంలో విశదంచేశారు. మనం, మన ఆదాయంలో చాలా తక్కువ మొత్తాన్ని సైన్యాలకు ఖర్చుపెడుతున్నాము. దేశరక్షణ మేరకుమాత్రం సైన్యాన్ని నిల్పుకుంటున్నాము. ఇటువంటి సందర్భంలో భారతదేశం పాకిస్తాన్ సరిహద్దుల్లో సైన్యాన్ని సమీకరిస్తున్నది. ఆనడంగూడా తప్పే. అది నిజంకాదు. పాకిస్తాన్‌కు, వుండవలసిన సైన్యంకన్నా అధికమైన సైన్యం వుంది. అని గూడా ఆయన చెప్పారు.

"కాశ్మీర్ విషయంలో భారతదేశం వాదం నిష్కల్మషమైనదని, మానవలోకం చరిత్రలో ఇంతటి నిష్కల్మషమైన వివాదాన్ని మరి ఒకటు ఎప్పుడూ తెచ్చివుండలేదని శ్రీ మీనన్ చెప్పారు. అయినా ఈ మనవాదాన్ని తక్కిన దేశాలు సరిగ్గా అర్థం చేసుకోవడంలేదు. ఎందుచేత?" అని శ్రీ మీనన్ ప్రశ్న వేసి, ఆయనే ఈలా సమాధానం చెప్పారు. "ఈ సమస్య వచ్చేటప్పటికి, దాన్ని, వున్నదాన్ని వున్నట్లు చూడ్డానికి, కొందరికి స్వార్థం అడ్డంవచ్చి వుంటుంది. వారి వివేకం ఈ స్వార్థం చేత ఆక్రమించుకోబడినదై పోయి వుంటుంది. ఈ విషయంలో కొందరి మాటలకు విలువ ఎక్కువ, కొందరి మాటలకు విలువ తక్కువ అయివుంటుంది. మనం సైనిక మండలంలోను చేరకపోవడం గూడా ఇందుకు కారణం అయివుంటుంది. ఇందులో ఏది ఏమైనా, భారతదేశం మాత్రం, కాశ్మీర్ విషయంలో తాను ఏమి ఏర్పాట్లకు అంగీకరించిందో, వాటిని, పాలించి తీరుతుంది. ఇందులో బలహీనతి ఏమీ లేదు. భారతదేశం మెత్తదనాన్ని బలహీనతిగా పొరబడేవాళ్ళు వుంటే, వారు పరిణామభావంలో లేరని అర్థం. ఈ సమస్యను ఇంకో విధంగా పరిష్కరిద్దామని విదేశీ సైన్యాలను దింపడానికి ప్రయత్నిస్తే, అని కాశ్మీర్‌లో ఏమూల అడుగుపెట్టినా, భారతదేశం మీదదురాక్రమణగానే భావిస్తాము. దానికి అట్లాగే ప్రత్యుత్తరం ఇస్తాము. ఈ విషయాన్ని అంతా ప్రపంచము గ్రహించడం మంచిది. అదీకాక కాశ్మీర్ ఎప్పుడో 10 ఏండ్ల క్రిందటే భారతదేశంలో చేరిపోయింది, అందువల్ల కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలను ఆక్రమం అని అనడమే తప్పు అని చెప్పారు.

కాశ్మీర్ సమస్య

మనిలా సంది సభలో చర్చిస్తారట

కరాచి, మార్చి 7: మనిలా సంధి సభలో కాశ్మీర్ వ్యవహారాన్ని తాము ఎత్తకపోయినా, అది ఎట్లాగూ చర్చకు వస్తుందని పాక్ ప్రతినిధి శ్రీ అంజాద్ అలీ నేడు కొంచెరాపు బయలుదేరబోతూ విలేఖరులతో చెప్పారు.

పాకిస్తాన్ ఈ సమస్యను గురించి అక్కడ ఎత్తదు కాని మనిలా సంధి ప్రాంతం వ్యవహారాలు చర్చకువచ్చిన పక్షము, ఇదిగూడా చర్చకువస్తుంది. అప్పుడు పాకిస్తాన్ వర్తమాన కాశ్మీర్ పరిస్థితిని గూర్చి వివరిస్తుంది అని శ్రీ అంజాద్ అలీ చెప్పారు.

శ్రీ అంజాద్ అలీ ఇంకా ఈలా అన్నారు. "తటస్థ రాజ్యాలకు పశ్చిమ రాజ్యాలు సహాయం చెయ్యవచ్చా! చెయ్యరాదా? అన్న విషయంగూడా కొంచెరాలో చర్చకు రావచ్చు. మనిలాసంధి ప్రాంతం అన్ని వ్యవహారాలు అక్కడ జరుగుతవస్తాయి. అందులో ఇది గూడా ఒకటి."

ఆఫ్రికా రాజ్యాలకు ఆఫ్రికా దృక్పథం అవసరం

సూయజ్‌లో చిన్న నౌకల రవాణా ప్రారంభం

సుంకాలు ఈజిప్టుకే చెల్లించాలని షరతు

గాజాలో సమితి అధికారం ప్రారంభం: త్వరలో రాల్ఫ్ బంచ్ ఆగమనం

కైరో, మార్చి 8: సూయజ్ కాలువలో ఇవాళనుంచి 500 టన్నుల పడవల రవాణా ప్రారంభమౌతున్నదని ఈజిప్షియన్ సూయజ్ అధికారులు ప్రకటించారు.

గాజా ప్రాంతంనుంచి నిన్న సమితిసేనలకు అధికారం పూర్తిగా అప్పగించి, ఇజ్రేలీ సేనలు నిన్న మధ్యాహ్నం 4 గంటలకు ఉపసంహరించాయి. దీనిలో గాజాలో 130 రోజుల ఇజ్రేలీ ఆక్రమణ అంతమయింది.

సూయజ్ మరమ్మత్తు పనిలో ఇస్రేలియా, సూయజ్ రేవులలో ఇంకా మిగిలివున్న రెండు నౌకలను కూడా లేవదీసేపని ఒకరోజులో ప్రారంభం కాగలదని పశ్చిమాసియా వార్తాసంస్థ తెలుపుతున్నది. ఈ రెండుచోట్ల వున్న నౌకలలో మందుగుండు సామగ్రిని 24 గంటల్లో ఈజిప్షియన్ అధికారులు తొలగిస్తారట. ఇవి తొలగించగానే సూయజ్‌లో యథాప్రకారం పెద్ద నౌకల రవాణా ప్రారంభమౌతుంది.

బ్రిటిషు ఫ్రెంచి నౌకలను కూడా రేవటినుంచి సూయజ్‌లో జెళ్ళనిస్తారా అని విలేఖరులు ఈజిప్షియన్ సూయజ్ సంస్థ ప్రచారాధికారి శ్రీ ముస్తాఫా నియాజీని ప్రశ్నించగా, ఈజిప్షియన్ సంస్థకు సుంకాలు చెల్లించే నౌకలన్నిటినీ జెళ్లనివ్వగలరని చెప్పారు.

ఇవాళ నుంచి 500 టన్నుల పడవల రవాణా ప్రారంభమౌతుందని ఈజిప్షియన్ సంస్థ నౌకాసంస్థ లన్నింటికి తెలియపరిచింది.

అప్పుడే మూడు వాణిజ్య నౌకలు చిన్నవి సయద్ రేవువద్ద ప్రయాణానికి సిద్ధంగా వున్నాయి.

సూయజ్ లో మరమ్మత్తుపనిప్రారంభమైన తరువాత కాలువలో ఆచివర నుంచి ఈచివరకు ఫిబ్రవరి 15వ తేదీన ఒక ఇటాలియన్ టాంకర్ నౌక, రెండు ఈజిప్షియన్ మైన్‌స్వీపర్లు ప్రయాణం చేసి సయ్యద్ రేవుకు తిరిగివచ్చాయి. ఇటాలియన్ నౌక సూయజ్ నుదాటి మాత్రం జెళ్ళలేదు.

సూయస్ నుదాటిన మొట్టమొదటినౌక ఒక ఈజిప్షియన్ వాణిజ్యనౌక. ఇది ఫిబ్రవరి 17వ తేదీన సయద్ నుంచి సూయజ్ వరకు ప్రయాణంచేసింది.

ఆతరువాత కాలువపొడుగునా ఏనౌకా ప్రయాణం చెయ్యలేదు.

ఇజ్రేల్ గాజా అకాబాల నుంచి ఉపసంహరిస్తున్నందువల్లనే ఈజిప్షియన్ సూయజ్ సంస్థ రవాణా అనుమతిస్తున్నదని నౌకావాణిజ్య వర్గాలవారు భావిస్తున్నారు.

సూయజ్ పై ఈజిప్షియన్ రాజ్యాధికారాన్ని గుర్తించినట్లయితే, రవాణాకు ఈజిప్టు ఎంతమాత్రం ఆటంకపరచదని ప్రపంచానికి రుజువుచెయ్యడానికే ఈజిప్టు ఇంతత్వరలో రవాణా అనుమతిస్తున్నట్లు ప్రకటించిందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

అయితే నౌకారవాణా సుంకాలను ఇంక ఈజిప్టుకే చెల్లించితీరాలని కైరో ప్రభుత్వం పట్టుబట్టుతుందని తెలుస్తున్నది.

సుంకాలలో కొంత ఈజిప్టుకు, కొంత పాశ్చాత్యుల గుప్పిటిలోనే చిక్కుకొనిఉన్న షేర్లింగ్ నిలవలలోనూ చెల్లించ నివ్వాలని అమెరికా బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు చేసిన ప్రతిపాదనకు ఈజిప్టు ఒప్పుకోదని తెలుస్తూనేవుంది.

గాజా అనే చోటునుంచి ఇజ్రేల్ ఉపసంహరిస్తున్నందువల్ల సూయజ్ కాలువ మరమ్మత్తు పూర్తిచెయ్యడానికి సిరియాలోని పెట్రోలియం కర్మాగారం, రవాణా, గొట్టాల మరమ్మత్తు పని ప్రారంభింపచెయ్యడానికి ఈజిప్టు సిరియా ప్రభుత్వాలు రెండూ సంప్రదించి నిర్ణయానికి వచ్చినవని "అల్ హాట్" అనే పత్రిక తెలుపుతున్నది.

మదనపల్లిలో చౌకబియ్యం దుకాణం

తిరిగి ప్రారంభించాలని పురజనుల అభ్యర్థన

మదనపల్లి, మార్చి 7: ఇటీవలమూసివేసిన చౌక బియ్యందుకాణం తిరిగి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ గత సాయంకాలం ఇక్కడి పంచాయతీ కార్యాలయంవద్ద జరిగిన బహిరంగసభలో తీర్మానించడమైనది.

చౌక బియ్యందుకాణం మూసివేసిన కారణంచేత దానిని తిరిగి ప్రారంభించేటట్లు చేయడానికి ఆందోళన సాగించేనిమిత్తం ఈ సభ ఏర్పాటు చేయడమైనది. శ్రీ నూతి రాధాకృష్ణయ్య అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం ప్రసంగిస్తూ శ్రీ రాధాకృష్ణయ్య దుకాణం మూసివేయడం వల్ల పేదలకు చాల ఇబ్బంది కలిగినదని చెప్పారు. శ్రీయుతులు బి. వెంకటసుబ్బయ్య, ఆర్. వెంకటప్ప ప్రసంగిస్తూ పట్టణంలో ధరలు అధికంగా ఉన్న పరిస్థితి గుర్తించి ప్రభుత్వం వెంటనే చౌక బియ్యందుకాణం తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తిచేశారు.

నేటి ఉదయం శ్రీ సి. దాసు, జనాబ్ మురాద్ షా ప్రభృతులు ఇక్కడి సబ్‌కలెక్టరుశ్రీ గోపాలకృష్ణన్‌ను పురజనుల తరఫున కలుసుకుని, నిన్న బహిరంగసభలో చేసిన తీర్మానం ప్రతిఅందచేసి, చౌకబియ్యం దుకాణం తిరిగి ప్రారంభించడానికి తగు చర్యలు జరపాలని కోరారు. ఈ విషయం ప్రభుత్వానికి నివేదించగలమని సబ్‌కలెక్టర్ చెప్పారు. (స్వ. వి.)

హైదరాబాదు, మార్చి 7: పొగాకు రైతులూ, కొనుగోలుదారులసభ సందర్భంలో వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈనెల 14వ గుంటూరువెళ్లి అమరావతి ఇక్కడికి తిరిగివస్తారు.

త్వరలో ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాల సభ

జరపాలని ఘనా ప్రధాని సంకల్పం

దక్షిణాఫ్రికాకుకూడా ఆహ్వానం పంపిస్తారు

అక్రా, మార్చి 7: "నాకు అవకాశమిస్తే దక్షిణాఫ్రికాలోని జాత్యహంకార విధానాన్ని నాశనం చేసివేస్తాను" అని ఘనా ప్రధానమంత్రి డా॥ క్వామేన్క్రుమా వెల్లడించారు. వర్ణద్వేషవిధానం క్రైస్తవనీతికి విరుద్ధమని డా॥ క్వామే అన్నారు.

ఆఫ్రికాదేశాలకు ఆఫ్రికా దృక్పథం అవసరమనీ, వీలైతే త్వరలో ఆఫ్రికా స్వతంత్రదేశాల మహాసభను జరుపుతామనీ డా॥ క్వామే చెప్పారు.

విలేఖరులు వేసిన వివిధ ప్రశ్నలకు సమాధానంగా ప్రధాని ఇలా చెప్పారు: దక్షిణాఫ్రికాతో వ్యాపార సంబంధాలను వదులుకోము. వారు ఏదైనా సహాయం చేస్తే స్వీకరిస్తాము. వారి ఆంతరంగిక వ్యవహారాలల్లో జోక్యం పుచ్చుకోము. కానీ వారి దుశ్చర్యలపట్ల ప్రపంచాభిప్రాయం సమీకృతం కావడంలో కృషిచేయడ మనేది వేలెత్తిపయం."

ఆఫ్రికా దృక్పథం

ఆఫ్రికారాజ్యాలకు ఆఫ్రికా దృక్పథం ఉండటం అవసరం. అందువల్ల ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాల సభ జరిపి ఏమయినా చేయడానికి వీలు ఉంటుందేమో చూస్తాము. ఈమహాసభకు ట్యునీషియా, లిబియా, మొరాక్కో, ఎథియోపియా, సుడాన్, ఈజిప్టు, లైబీరియా దేశాలను మాత్రమే గాక, దక్షిణాఫ్రికానుగూడా పిల్చి చూస్తాము. వివిధ ప్రాంతాలలో వున్న ఆఫ్రికా జాతీయుల అభివృద్ధి కోసం ఆయా ప్రభుత్వాలకు చెప్పడానికి ఈమహాసభ ఉపకరిస్తుంది. ముందు ఈ మహాసభను జరిపి తర్వాతి ఆసియాఫ్రికా రాజ్యాల మహాసభ సంగతి ఆలోచిస్తాము."

తెల్లవారిపట్ల ద్వేషం లేదు

"మేము జాతి విద్వేషాన్ని ప్రోత్సహించము. మాకు తెల్లజాతిపైన ద్వేషం లేదు. నేను అంతర్జాతీయ వాదిని. మేము కామన్వెల్తులో ఉంటాము. ఢిల్లీ, లండన్, పారిస్, వాషింగ్టన్, లైబీరియాలలో మా రాయబార కార్యాలయాలను ఏర్పాటుచేస్తాము. మా గవర్నర్ జనరల్ తెల్లవాడే. ఇంకా కొన్ని ఏళ్ళు విదేశీయుడే మా గవర్నర్ జనరల్‌గా ఉంటాడు."

భారతదేశానికి రావాలని ఆకాంక్ష

డా॥ న్క్రుమా, తాను భారతదేశాన్ని సందర్శించ దల్చుకున్నట్లు చెప్పారు. అమెరికా, రష్యా, కనడా, చైనా లనుకూడా చూడాలని ఉన్న దన్నారు.

ఘనాలో ఫ్రెంచితో గోలాండ్ కూడా కలిస్తే బాగుంటుందని చెప్పారు.

భద్రతామండలి ఆమోదం

న్యూయార్కు, మార్చి 7: ఐక్యరాజ్య సమితిలో తమకు సభ్యత్వం ఇప్పించాలని ఘనా పెట్టుకున్న దరఖాస్తును భద్రతామండలి అంగీకరించవలసి ఉంది. ప్రస్తుతం భద్రతామండలి అధ్యక్షుడు రష్యా ప్రతినిధి. ఈ సమావేశం జరపాలని బ్రిటన్, ఆస్ట్రేలియాలు ప్రతిపాదించాయి.

ఈ రెండు దేశాలూ, ఘనా సభ్యత్వాన్ని ప్రతిపాదిస్తూ సమితి సర్వసభ్య సమావేశానికి తీర్మానాలు పంపాయి.

భద్రతా మండలి, ఘనా దేశాన్ని అమెరికా రేడియోలు ప్రచారం చేశాయి. అనేకులు ఈ చర్చ వినాలని వచ్చారు.

ఐక్యపథకం

అమెరికా కాంగ్రెస్ ఆమోదం

వాషింగ్టన్, మార్చి 7: పశ్చిమాసియా రాజ్యాలలో కమ్యూనిస్టు దురాక్రమణ నివారణకు అవసరమైతే సైనిక ఆర్థిక సహాయాలు ఇవ్వడానికి అమెరికా అధ్యక్షులు ప్రతిపాదించిన పథకాన్ని అమెరికన్ కాంగ్రెసు (పార్లమెంటు) ఆమోదించింది.

బ్రిటిష్ అణ్వస్త్ర ప్రయోగాలు

మతాసాలని మళ్లీ జపాన్ అభ్యర్థన

లండన్, మార్చి 7: పసిఫిక్‌లోని క్రిస్టమస్ దీవులలో అణ్వస్త్రాలు, ఉదజని బాంబుల ప్రయోగాలను జరపవద్దని జపాన్ మూడోసారి ఇవాళ బ్రిటిషు ప్రభుత్వాన్ని అర్థించింది.

ఇక్కడి జపాన్ రాయబారి శ్రీ మారుహికోనిషీ బ్రిటిష్ విదేశాంగ శాఖకు చెందిన సర్ ఫ్రెడరిక్ హోయార్-మిల్లర్‌ను కలుసుకొని అర్థగంటసేపు మాట్లాడారు.

చైనాతో చియాంగ్ రహస్య రాయబారం?

టోకియో, మార్చి 7: ఫార్మోజా అధ్యక్షుడు శ్రీ చియాంగ్ కైషేక్ రహస్యంగా శ్రీ చాంగ్‌చున్ అనే వారిని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంతో సఖ్యతకు రాయబారాలకు పంపినట్లు అసాహీ అనే టోకియో పత్రిక హాంకాంగ్ విలేఖరి వ్రాస్తున్నాడు.

శ్రీ చాంగ్‌చున్ తల్లి జబ్బుతో ఉన్నదనే కారణంపై ఫార్మోజానుంచి చైనావెళ్లారు. శ్రీ చాంగ్ 1946 లో చియాంగ్ తరఫున కమ్యూనిస్టులతో రాయబారాలలో పాల్గొన్నాడు.

శ్రీ చాంగ్ ప్రయాణానికి అతనితల్లి జబ్బు నిజమైన కారణం కాదనీ, రహస్య రాయబారమే అసలు కారణమనీ టోకియో పత్రిక తెలుపుతున్నది.

ఐర్లండ్ ఎన్నికల్లో

డివెలరాపక్ష విజయం

డబ్లిన్, మార్చి 7: ఐర్లండ్ జాతీయ ఎన్నికలలో 'ఫియానాఫెయిల్' పక్షం అధికసంఖ్యలో ఎన్నికైనది. ఈ పక్షానికి నాయకుడు ఐరిష్ విప్లవ నాయకుడు శ్రీ ఈమన్ డివెలరా. పార్లమెంటు స్థానాలు 147. అందులో సేన్‌ఫేన్ పక్షం తరఫున ఎన్నికైన నలుగురు సభ్యులూ పార్లమెంటును బహిష్కరిస్తారట. డివెలరా పక్షానికి 78, ఫిన్‌గాల్ పక్షానికి 40, కార్మిక పక్షానికి 12, స్వతంత్రులకు 9, రైతు సంఘానికి 3, రిపబ్లికన్లకు ఒకటి, స్థానాలు లభించాయి.

దాదాపు 20 సంవత్సరాలపాటు ఐర్లండ్ దేశానికి తిరుగులేని ప్రధాన మంత్రిగా ఎన్నికై పరిపాలించి గత మూడేళ్లుగా తీవ్రమైన కంటిబాధతో రాజకీయాలలో చురుకుగా పాల్గొనలేకపోయిన ఐరిష్ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు శ్రీ ఈమన్ డివెలరా నేడు తిరిగి ప్రధాని కాగల అవకాశం సంపాదించుకున్నారు.

హరిజన పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం

జూన్ నుంచి ఏర్పాటు: 1, 3 పారంల విద్యార్థులకు కూడా సదుపాయం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7: "హరిజన సాంఘిక సంక్షేమశాఖ నడుపుతున్న పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నంపూట భోజనంపెట్టే ఏర్పాటు వచ్చే జూన్ నుంచీ జరుగుతుంది. పిల్లలకు భోజనంపెట్టే బదులు కొంతకాలంగా పిల్లల తల్లిదండ్రులకు డబ్బు ఇస్తున్నారు. మళ్ళీ పాఠశాలలను తెరిచినప్పటినుంచీ కొత్త యేర్పాటు అమలులోకి వస్తుంది" అని సంక్షేమశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

మంత్రి ఇంకా ఇట్లా వివరించారు: "ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న విద్యార్థుల వసతిగృహాలలోని రెసిడెంటు విద్యార్థులకు కూడా వచ్చే సంవత్సరంనుంచీ ప్రభుత్వం ధన సహాయమిస్తుంది. ప్రస్తుతం అటువంటి ఏర్పాటు అమలులో లేదు."

అస్పృశ్యతా నివారణ కృషి

"అస్పృశ్యతానివారణ కార్యక్రమానికి ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం కేటాయించిన రు. 1 లక్షలో రు. 10 వేలు మాత్రమే ఆంధ్ర హరిజన సేవా సంఘం వినియోగించుకుంటున్నారు. మిగతా రు. 90 వేలూ హరిజన వసతిగృహాలలో ఉంటున్న వెనుకబడిన తరగతుల పిల్లలకూ, వెనుకబడిన తరగతుల వసతి గృహంలోని హరిజనులకూ భోజన పౌకర్యసహాయంగా ఇస్తారు. ప్రస్తుతం ప్రభుత్వ సహాయం పొందుతున్న వసతి గృహాలలోని నాలుగవఫారం నుంచీ స్కూల్ ఫైనల్ విద్యార్థులకు మాత్రమే నివాస సౌకర్య ఉపకార వేతనాలు ఇస్తున్నారు. మొదటి ఫారమ్ నుంచీ మూడవఫారం విద్యార్థులకు కూడా ఈ సౌకర్యం ఈ సంవత్సరంనుంచీ కల్పించాలని నిర్ణయించాము."

హరిజన విద్యార్థులకు ప్రోత్సాహం

"ఎల్. సి. ఇ. పరీక్షలో హరిజన విద్యార్థులకు కూడా విద్యాజ్ఞానాన్ని ఉపకారవేతనాలు ఇచ్చేఏర్పాటు వచ్చే యేడాదినుంచీ జరుగుతుంది."

ఈ కొత్త ఏర్పాట్లనుగురించి సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్ డైరెక్టరు శ్రీ ఎస్ యాగంటితో మంత్రి నేడు సమాలోచనలు జరిపారు.

ఆంధ్రరాష్ట్రి నిమ్నజాతుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. గోవిందదాసు (ఆలూరు)- శ్రీయుతులు పి. ఆంజనేయులు (పల్లికొండ) కె. కరియప్ప (ఆదోని) గారలు సాంఘిక సంక్షేమ మంత్రిని ఇవాళ్ళ కలుసుకుని వసతి గృహాలలో విద్యార్థులకు కలిగించవలసిన సౌకర్యాలను ప్రస్తావించారు. ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ ఫాల్గున శు॥ అష్టమి 1957 సం॥ మార్చి 9 శనివారం శ॥ అష్టమి రా 4.50 రోహిణి 13-42 వర్జ్యం లే 7-15 కు వర్జ్యం 19-9 ల 20-48 కు.

శు॥ నవమి మార్చి 10 ఆదివారం ఆ॥ నవమి రా 3.7 మృగశిర 18-6 వర్జ్యం 21-4 ల 22-35 కు.

ఆంధ్రపత్రిక

ఒడలే యమని యొనరించిన
నరకర యుత్రియము తన కనుంబున కగు బా
హాదులను నవిపేయకునికి
పరాయణము పరకుదరర్ వధనులెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ ఫాల్గున శు॥ అష్టమి
శనివారం

రక్షణ వ్యవస్థలు

శాంతియుత రక్షణ ఒకటిబడి కలు యుద్ధనివారణకు, శాంతి సాధనకు గాక, శాంతి నివారణకు, యుద్ధసాధనకు మాత్రమే ఉపయోగపడతవని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఎన్ని హెచ్చరికలు చేసినా పశ్చిమ రాజ్యాలు ఆ హెచ్చరికలను పాటించనేలేదు. రక్షణ వ్యవస్థలను స్థాపించిన రాజ్యాల ఉద్దేశం, లక్ష్యం ఏమైనా ఆ వ్యవస్థల్లో చేరినకొన్ని రాజ్యాలు సమష్టి ప్రయోజనాన్ని గాక, స్వప్రయోజనాన్నే కాంక్షిస్తున్నవని, ఆ ప్రయోజనాన్ని సాధించుకొనడానికే ఆ రాజ్యాలు ఈ వ్యవస్థల్లో చేరినవని కాశ్మీరు, పశ్చిమాసియా వ్యవహారాల్లో స్పష్టమైనది. బాగ్దాద్ కూటమిలో చేరిన నాలుగు రాజ్యాలు, అయితే రాజ్యం తమపై జరిగిన దురాక్రమణను సమర్థించినవి. అటుల ప్రపంచం బ్రిటన్, ఫ్రాన్సులు తమవైపులో 'సైనిక పర్యటనలు' జరపడాన్ని ఖండిస్తే పాకిస్తాన్, టర్కీ, ఇరాక్, ఇరాన్ లు బ్రిటన్ ప్రపంచపేటంకోరికే తమపై దురాక్రమణ జరిపినట్లు భావించినవి. బ్రిటన్ ఈ నాలుగు రాజ్యాలకూ కృతజ్ఞత తెలుపుకోవాగాక, సహాయం వచ్చి రష్యాను యుద్ధాశక్తి ఈ రాజ్యాలకు సహాయం చేస్తూవున్నది. ఈదిశగా, దురాక్రమణ నిరోధానికి ఏర్పడిన రక్షణ వ్యవస్థలు, దురాక్రమణను సమర్థించడానికి, ప్రోత్సహించడానికి ఉపయోగపడుతున్నవి.

ఈమధ్యను సాధించడంలో పాకిస్తాన్ ప్రముఖ భూమికను నిర్వహిస్తున్నది. బాగ్దాద్ కూటమి రాజ్యాలచేత కాశ్మీర్ విషయంలో తనకు అనుకూలంగా ప్రకటనలు చేయించుకుంటున్నది. క్రిందటి సంవత్సరం ఆగ్నేయాసియా రక్షణమండలి సంఘం పాకిస్తాన్‌ను సమర్థిస్తూ, పాకిస్తాన్ వాదాన్ని బలపరుస్తూ ఒక ప్రకటన చేసింది. అందువల్లనే పాకిస్తాన్ ప్రధానమంత్రి కాన్బెరాలో సమావేశం కానున్న ఆగ్నేయాసియా రక్షణ మండలి సంఘం భారత ప్రభుత్వ విధానాలను శంకించాలని కోరుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్సులు భారతదేశానికి ఆయుధ సామగ్రిని విక్రయించడం, భారతదేశం అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా ఆర్థిక సహాయం చేయడం ఏమాత్రం సహించజనంగా తేలదని ఈ రాజ్యాలు భారతదేశానికి, సహాయం చేయడం వెంటనే మానివేయాలని పాకిస్తాన్ కాన్బెరా సమావేశంలో సూచించనున్నది.

పాకిస్తాన్ ఈ రక్షణ వ్యవస్థలను ఇతరదేశాల స్వాతంత్ర్యాన్ని హరించడానికే వినియోగించదలచినది. ఆ విషయంలో సందేహానికి ఆస్కారం లేదు. బ్రిటన్, అమెరికాలు పాకిస్తాన్‌కు యథార్థవిషయాన్ని వివరించగలస్థితిలో లేవు. పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి కాశ్మీరు విషయంలో అమెరికా వైఖరిని సమర్థించడానికి ఎంత ప్రయత్నించినా బ్రిటన్, అమెరికాల ఆసరా చూచుకొనే పాకిస్తాన్ భారతదేశంపై దురాక్రమణకు సన్నద్ధమౌతున్నదనేవిషయం స్పష్టం. న్యాయాన్ని, ధర్మాన్ని పాటించి అమెరికా కాశ్మీరు విషయంలో పాకిస్తాన్‌ను సమర్థించినట్లు ఈ రాయబారి ప్రకటిస్తున్నారు. పాకిస్తాన్ ప్రవర్తనలోనూ, వాదనలోనూ అమెరికా ప్రభుత్వం గ్రహించిన న్యాయం, ధర్మం ఏమిటో వీరు వెల్లడిస్తే బాగుండేది. తటస్థ రాజ్యాల విషయంలో అమెరికా వైఖరి మారేపక్షంలో - ఆ మార్పుకు ఈ కూటబంధాలే కారణం— తృతీయసంగ్రామం అనివార్యమే. ఏదేశంగాని తటస్థవిధానాన్ని అనుసరిస్తున్నప్పుడు, ఏదోవిధంగా ఆ విధానాన్ని మార్పు చేయడానికి ప్రయత్నిస్తే ఆ దేశస్వాతంత్ర్యాన్ని హరించడానికి ప్రయత్నిస్తున్నట్లే అవుతుంది.

కాన్బెరా సమావేశం రక్షణ కూటాల స్వభావాన్ని వ్యక్తం చేయడానికి ఉపయోగపడవచ్చును. పాకిస్తాన్‌వాదం ఈ సమావేశ ఆమోదాన్ని పొందితే 1957-59 నాటి పరిస్థితులు తిరిగి ఏర్పడినవనే శంకింపవచ్చును.

గాజాలో ఇజ్రేల్ ఆక్రమణ సమాప్తి

ప్రశాంతంగా సమితి సేనల ప్రవేశం

ఎల్ అరీష్, మార్చి 7: పాలస్తీనా పొడవున్న గాజా తీర ప్రాంతంలో ఇవాళ సాయంకాలం 4 గంటలకు ఇజ్రేల్ సైనికులు ఒక్కరుకూడా మిగలకుండా తరలిపోయారు. ఇజ్రేల్ సైనికులు పెన్న రాత్రి 7 గంటలు మొదలు నిన్న సాయంత్రంవరకూ లారీలు టాంకులు బస్సులు సాయుధ శకటాలలో తరలిపోయారు.

ఇజ్రేలీ సేనలు ఉపసంహరించి వాని స్థానం సమితిసేనలు వచ్చి ముఖ్య స్థానాలను ఆక్రమించుకోడం ప్రారంభించగానే, ఇక్కడున్న మూడులక్షల మంది ప్రజలలో, అత్యధిక సంఖ్యాకులైన అరబ్ శరణార్థులు సరమానందంతో ఉత్సవం చేసుకున్నారు.

నగర మధ్యంలోకి ప్రవేశించినభారత సైనిక బటాలాన్ని అమితాభిమానంతో ఆహ్వానిస్తూ ఆకాశం మారుమోగేలా నాసర్, నెహ్రూలకు సమితికీ జయజయ ధ్వానాలు చేశారు. ఆరబ్ లు ఒకరినొకరు పీఠులలో పరిష్వంగం సుచేకుని ఆనందంతో నాట్యంచేశారు. ఈ శరణార్థులు పాలస్తీనా యుద్ధసమయంలో నిజాసాలు ఆస్తులను పోగొట్టుకుని ఇక్కడకువచ్చి ఎనిమిదేళ్లుగా అతి దీనావస్థలో జీవనం వెళ్లబుచ్చుతున్నారు.

ఇవాళ ఉదయం వారు మేలుకుని వీధుల్లోకి రాగానే భారత పతాకలతో భారత సైనికబటాలం నగరంలో ని ముఖ్యస్థానాలవద్ద కనిపించడంతో వారి ఆనందానికి మితిలేకపోయింది.

గాజా ప్రాంతం అంతా ఇవాళ సాయంకాలానికల్లా భారత, స్వీడిష్, నార్వేజియన్, కొలంబియన్, డేనిష్ సైనికుల వశమయింది.

గాజా విమానాశ్రయం భారత సైనికుల రక్షణలో ఉంది.

భారత బటాలం సండారా స్థావరం నుంచి ఆదివారం తెల్లవారుజామున రెండుగంటలకు బయలుదేరి 300 మైళ్ళు ప్రయాణంచేసి గాజా చేరుకుంది.

ఇవాళ గాజా ప్రాంతం అంతటా సమితి పతాకలు ఎగురుతున్నాయి. భారత బటాలం రక్షణలో ఉన్న ప్రాంతంలో సమితి పతాకాలతోపాటు భారత జాతీయ త్రివర్ణ పతాకాలు ఎగురుతున్నాయి.

త్వరలో డా॥ బంచ్ ఆగమనం

సమితి సైనికాధిపతి జనరల్ బర్న్స్ కార్యాలయం తెలపినుంచి గాజాలో సెలవొల్పుతారు.

సమితి పాలస్తీనా నిపుణుడు డా॥ రాల్ఫ్‌బంచ్ పర్యవేక్షణలో సమితి సైన్యం గాజాలో వ్యవహరిస్తుంది. డా॥ బంచ్ వచ్చే ఆదివారం నాడు గాజా చేరుకుంటారు. ఈజిప్టుయన పరిపాలన ఇక్కడ ఏర్పడేవరకూ డా॥ బంచ్ పర్యవేక్షణలో సమితి అధికారులు ఇక్కడి పరిపాలనా వ్యవహారాలను నిర్వహిస్తారు.

గాజా ఇజ్రేలీ సరిహద్దులో శాంతి రక్షణ సమస్యను ఈజిప్టు ప్రభుత్వంలో చర్చించడానికి సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ త్వరలో కైరో వెడుతున్నారు.

రాఫావద్ద సంఘటన

రాఫావద్ద ఒక చిన్న సంఘటన మినహా ఇజ్రేలీ సైనికోపసంహరణ అతి ప్రశాంతంగా కొనసాగిపోయింది.

రాఫావద్దనుంచి ఇజ్రేలీ సైనికులు తరలిపోయిన తరువాత, ఇవాళ ఉదయం సమితి సైన్యం ప్రవేశిస్తున్న సమయంలో, సరిగ్గా ఆ వెనుకనే గాజా ప్రవేశించాలని పేనాయ్‌నుంచి కొందరు అరబ్ శరణార్థులు ప్రత్నించారు.

స్వీడిష్ సైనికదళం తుపాకులు సన్నీలూ చెబట్టి వారిని ఆపివేశారు.

పేనాయ్‌నుంచి గాజాలోకి ఎవరినీ ప్రవేశించనివ్వరాదని సమితి అధికారులు ఆజ్ఞ ఇచ్చారు.

కర్ఫ్యూ అమల్లోనే వుంటుంది

గాజాలోని ప్రజలను ఆయుధాలు, ప్రేలుడు సామగ్రి తీసుకుని తిరగవద్దని జనరల్ బర్న్స్ ఇవాళ విజ్ఞప్తిచేశారు. గాజాలో శాంతిని కాపాడ్డంలో సమితి సైన్యంతో సహకరించవలసినదని ప్రజలను అర్థించారు.

ఇజ్రేల్ అమలు జరిపిన కర్ఫ్యూను సమితి అధికారులుకూడా ఇంకా అమలు జరుపుతారని శ్రీ బర్న్స్ ప్రకటించారు.

ప్రజల ఆనందోత్సాహాల ప్రదర్శనలు మినహా గాజాఅంతా ఇవాళ ప్రశాంతంగా ఉంది.

ఇజ్రేల్ సరిహద్దులో ప్రేలుడు ధ్వనులు

ఇజ్రేలీ అధికారులు వెళ్లిపోతూ కారాగారాల తాళాలుచెవులను, ఖైదీలపై సేరాలోపణ పత్రాలను సమితి అధికారులను అప్పగించారు. ఇజ్రేలీ అధికారులు ముందు అన్నిటినీ వొదిలిపెట్టి కారాగారాలను ఆఖరున అప్పగించారు.

గాజాలో మిలిటరీ గవర్నర్‌గా పనిచేసిన కల్నల్ పెలెడ్ తన బళగంతో సహా గాజా విడిచిపెట్టి ఇజ్రేలీ సరిహద్దులోకి ప్రవేశించిన వెనువెంటనే, సరిహద్దు అవల తుపాకులు ఫిరంగుల కాల్పులు, పెద్దప్రేలుళ్లు వినవచ్చాయి. కాని అసలిటలో ఎందుకు సంభవించాయో ఎలాటి సమాచారం ఇంతవరకు తెలియరాలేదు.

సమితి సైనికులు గాజాలో స్థిరపడిన తరువాత ఇజ్రేల్ సరిహద్దు పొడుగునా ఇనతల వాకిలు సెలకొల్పి కాపలా ఏర్పాటు చేశారు.

టిరాన్ జలసంధిలో దీపాలు

సమితి సైన్యం అక్రమించుకోదు

అకాబా తీరప్రాంతం పర్వతమయమైనందువల్ల, అక్కడి ఇజ్రేలీ సేనల ఉపసంహరణ, సమితిసేనల ప్రవేశం కూడా కొద్దిగా జాప్యమైనాయి.

శనివారంనాటికల్లా ఇజ్రేలీ సేనల ఉపసంహరణ పూర్తి కావచ్చునని అంచనా వేస్తున్నారు.

అప్పటికి సమితి సేనలు తీరాన సుమారు 17 మైళ్ళ జెడల్పు 100 మైళ్ళ పొడుగున ఆక్రమించుకోగలరని తెలుస్తున్నది.

మరమ్ ఎల్ షేక్‌తో సహా తీరంలోని ముఖ్య స్థానాలకు ఉత్తర దక్షిణాల నుంచి ఇండోనేషియన్, ఫిన్నిష్ సేనలు వెడతాయి.

అయితే అకాబా సింధుశాఖ ముఖద్వారంవద్ద టిరాన్ జలసంధిలో ఉన్న దీవులను మాత్రం సమితి సైన్యం ఆక్రమించుకోదని ఎల్‌బల్లాలోని సమితి సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఇజ్రేల్ సేనలు ఈ దీవులనుంచి శనివారంనాటికి విడిచి వెళ్లిపోతాయి.

అయితే ఆ వెంటనే ఈజిప్టు సైన్యం ఈ దీవులను ఆక్రమించుకుంటుందో లేదో తెలియదు.

సమితి సైన్యం దీవులకు ఎదురుగా శినాయ్ తీరంలో మాత్రం కాపు ఉంటాయి.

ఇజ్రేల్ అస్తిత్వాన్ని గుర్తించక తప్పదు

సౌదీకు ఐక్ స్పష్టంగా చెప్పారట

వాషింగ్టన్, మార్చి 8: ఇజ్రేల్ రాజ్యం సరీతరీత్యా స్థిరపడిపోయినట్లు గుర్తించక తప్పదని సౌదీ రాజుకు స్పష్టంగా చెప్పివేసినట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఇవాళ పత్రికా సమావేశంలో తెలియజేశారు.

1948 లో ఆ రాజ్యం ఏర్పడినది మొదలు, దానిని గుర్తించి మరీఎవరైనా మాట్లాడాలనే అంశంతోనూ తాను నెలొల్పువచ్చినట్లు తెలియ చేశారు.

పశ్చిమాసియా పరిస్థితి శాంతపడే అవకాశాలు కనపడుతున్నాయని శ్రీ ఐసెన్‌హోవర్ విలేఖరులతో అన్నారు. అయితే ఇంకా పరిష్కారం కావలసిన అంశాలు చాలా వున్నాయన్నారు.

నూయజ్ కాలువ రవాణాను ఈజిప్టు జాతీయం చేసిన తరువాత ఏ పేచో సంభవించాయి. వీనిని మాత్రం పరిష్కరించడంతో ఊరుకొంటే లాభం లేదు. అసలు మూల సమస్యలు, అనగా ఇజ్రేల్ అరబ్ రాజ్యాల మధ్య సమస్యలు పరిష్కారం కావడం అవసరం. ఇందుకు ఐక్యరాజ్యసమితి తనదృష్టి కేంద్రీకరించాలి అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

అమెరికా తన విదేశాంగవిధానాన్ని అమలు జరపడంలో ఐక్యరాజ్యసమితి పైన మితిమీరిన నమ్మకంతో వ్యవహరిస్తున్నదేమో అని ఒక విలేఖరి అన్నారు. దీనికి జవాబిస్తూ అమెరికా తానే ప్రపంచంలో పోలీసు అయినట్లు అందరూ తన ఆజ్ఞలకు లోబడి ప్రవర్తించాలన్నట్లు వ్యవహరించడం ఊహించరాని విషయం అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

సమితిద్వారా అమెరికా తన కర్తవ్యం నిర్వర్తించ గలుగుతున్నంతకాలం సమితినే బలపరుస్తుందన్నారు. సమితి కూడా కొన్ని కొన్ని కార్యాలు సాధించకపోలేదని గుర్తించాలి అన్నారు.

అకాబాలో రవాణా స్వేచ్ఛ

అకాబా సింధుశాఖలో వ్యాపార ప్రయాణ నౌకల రవాణాకు స్వేచ్ఛ ఉండాలనీ, అకాబా అంతర్జాతీయ జలమార్గం కాదని ప్రపంచ న్యాయ సంస్థ తీర్పు చెప్పేవరకూ దానిని అంతర్జాతీయజలమార్గంగానే పరిగణించాలనీ అమెరికా వాదంలోకి రానికి సిద్ధంగా ఉన్నట్లు శ్రీ ఐసెన్‌హోవర్ చెప్పారు.

అస్సాం పంజాబ్ మధ్యప్రదేశ్‌లలో కాంగ్రెస్‌ప్రభుత్వాలు ఖాయం

ఇక కొద్దిస్థానాలు లభిస్తే సంపూర్ణమైన బలాధిక్యత

బెంగాల్‌లో కాంగ్రెస్ తొలి విజయం
కేరళ ఒరిస్సాలలో తీవ్రమైన పోటీ

మద్రాసు, మార్చి 7: అస్సాం, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్ర శాసనసభల్లో కాంగ్రెస్‌కు పూర్తి సంఖ్యాబలం చేకూరటానికి యింకా 4, 12, 13 స్థానాలు మాత్రం లభించవలసి ఉన్నది.

అయితే కేరళ, ఒరిస్సాలలో మాత్రం, కాంగ్రెసు పరిస్థితి, యిప్పటికి తెలిసిన ఫలితాలనుబట్టి, అంత ఆశాజనకంగా లేదు.

ఇవాళ ప్రకటితమైన 120 స్థానాలలో కాంగ్రెస్ 88, పి. యస్. పి. 9, కమ్యూనిస్టుపార్టీ 9, జనసంఘం 1, ఇతరపార్టీలు 9, స్వతంత్రులు 9 సంపాదించారు.

ఈ నోజున వివిధ రాష్ట్ర శాసనసభలకు సెగ్గిన కాంగ్రెస్ నాయకులలో ఉత్తరప్రదేశ్ న్యాయశాఖా మంత్రి శ్రీ అలీజహీర్, మధ్యప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ బి. ఎ. యమ్. మండ్లాయ్ ప్రభృతులు ఉన్నారు.

ఇవాళ చెప్పుకోతగ్గ మరో విశేషం- పశ్చిమ బెంగాల్ పోటీలో కాంగ్రెస్‌కు తొలి విజయం సిద్ధించింది.

అయితే బొంబాయి అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ ఓటమి ప్రముఖంగా పేర్కొంటున్నారు.

మద్రాసులో ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ సి. యన్. అన్నాదురై కాంచీపురం నియోజకవర్గంనుంచి ఎన్నిక అయినారు.

మద్రాసులో అన్నాదురై గెలుపు

మద్రాసు, మార్చి 7: చెంగల్పట్టు జిల్లాలో కాంచీపురం నియోజకవర్గం నుంచి ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ సి. యన్. అన్నాదురై 11 వేల వోట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పి. యస్. శ్రీనివాసన్‌ను ఓడించి రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు.

మొత్తం వోట్లు: 90,996. పోలైనవి: 61,945. శ్రీ సి. యన్. అన్నాదురై (ద్ర. ము. కజగం) 31,861, డాక్టర్ పి. యస్. శ్రీనివాసన్ (కాం) 20,718 శ్రీ కె. యస్. పార్థసారథి (కమ్యూ) 6,742, శ్రీ యం. జి. చక్రవర్తి (స్వతంత్ర) 1,448, శ్రీ జి. వరదరాజన్ (స్వతంత్ర) 576. చెల్లనివి-7. కమ్యూనిస్టు అభ్యర్థులలోపాటు, స్వతంత్రుల ధరావతులు గల్లంతు అయినాయి.

తిరువన్నామలై ద్విసభ్య నియోజకవర్గంలో ద్రవిడ మున్నేట్ర కజగం మరో రెండు స్థానాలను సంపాదించటం వల్ల శాసనసభలో యీ పార్టీబలం రెటు పెరిగింది.

అయితే యివాళ ప్రకటించిన 19 స్థానాలలో 13 కాంగ్రెస్‌కే లభించాయి. పైదాపేట నియోజక వర్గంలో శ్రీ ఏ. యస్. దొరైస్వామిరెడ్డి (కాంగ్రెస్) 4 వేల వోట్ల తేడాతో సోషలిస్టు అభ్యర్థిపై విజయం సాధించారు. రాధాపురంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ ఏ. వి. తామస్ 12 వేల వోట్లతో) స్వతంత్ర, అభ్యర్థిని ఓడించి శాసనసభకు సెగ్గారు.

శివకాశి, పొల్లాచి ద్విసభ్య నియోజకవర్గం, లాల్గుడి, తిరుపత్తూరు, పాపనాశం ద్విసభ్య నియోజకవర్గం, మెట్టూరు, మధురాంతెంకం అలంగుడి నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసిన శ్రీయుతులు యస్. రామస్వామినాయుడు, యన్. మహాలింగం, (జన) కె. పొన్నయన్, (రిజర్వు) యస్. లాజర్, ఆర్. శామన్న గౌండర్, జి. వెంకటాచల నాట్టార్ (జన), ఆర్ సుబ్రహ్మణ్యం (రిజర్వు), కె. యస్. అర్ధనారీశ్వర గౌండర్, ఓ. నంకటసుబ్బారెడ్డి (జన), వి. అరుణాచాల దేవర్ శాసనసభకు సెగ్గారు.

ఉదానపల్లిలో పోటీ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యమ్. మునిరెడ్డి సుమారు నెయ్యివోట్ల తేడాతో కాంగ్రెసుఅభ్యర్థిని ఓడించారు.

మధురాంతకం ద్విసభ్య నియోజకవర్గంలో రిజర్వు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ పి. యస్. ఎల్లప్పన్, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి జ్యోతి వెంకటాచలంను 171 ఓట్ల తేడాలో ఓడించి శాసనసభకు సెగ్గారు.

మైసూరులో 9 కి 7 కాంగ్రెసుకు

బెంగుళూర్, మార్చి 7: మైసూర్‌లో యివాళ తెలిసిన 9 స్థానాలకు 7 కాంగ్రెస్ గెలుచుకున్నది.

అయితే, రాత్రి అందిన సమాచారాన్ని బట్టి, హోలెనరసిపూర్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థిశా పోటీచేసిన మైసూర్ మాజీమంత్రి, ప్రముఖ కాంగ్రెసు నాయకుడు అయిన శ్రీ ఎ. జి. రామచంద్రరావును ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ వి. వీరస్వామి 5 వేల పైచిలుకు ఓట్ల తేడాలో ఓడించారని తెలిసింది.

చితల్‌దుర్గంలోని హిరియూర్ నియోజకవర్గంలో పి.యస్.పి. అభ్యర్థి శ్రీ కెంచప్ప, 251 వోట్లలో, కాంగ్రెస్ అభ్యర్థిపై గెలుపు సాధించారు. కాఫితోటలకు ప్రసిద్ధి చెందిన చిక్‌మగలూర్ జనరల్ నియోజకవర్గంలో గూడా కాంగ్రెసు అభ్యర్థికి ఆపజయం సంభవించింది. ఇక్కడ ఒక స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. ఇద్దరు అభ్యర్థులు కాఫీతోటల యజమానులే.

మైసూర్ రాష్ట్రంలో యివాళ గెలుపొందిన కాంగ్రెస్ ప్రముఖులలో ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ వై కుంతిబలిగ, బెంగుళూర్ జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుని భార్య శ్రీమతి రత్నమ్మ ఉన్నారు. రాష్ట్ర శాసనసభకు యింతవరకు వీరితో నలుగురు మహిళలు ఎన్నిక అయినారు.

రాష్ట్రంలో యిప్పటివరకు ప్రకటించిన 54 ఫలితాలకు కాంగ్రెస్ 46. పి. యస్. పి. 3, స్వతంత్రులు 5 సంపాదించారు.

కేరళలో యివాళ్టి మూడు స్థానాలు కమ్యూనిస్టులకే

తిరువేంద్రం, మార్చి 7: కేరళలో యీరోజున ప్రకటితమైన 3 స్థానాలను కమ్యూనిస్టుపార్టీ సాధించి కాంగ్రెస్‌తో సరిసమాన స్థానాన్ని అందుకున్నది.

ఇంతవరకు తెలిసిన మొత్తం 32 స్థానాలలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పక్షాలు రెటి 12, పి. యస్. పి. 7 స్వతంత్రులు 1 సంపాదించారు.

ఇరిక్కూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టులు మరో స్థానాన్ని గెలుచుకున్నట్లు తెలుస్తున్నది. పోస్టు ద్వారా పంపే కొన్ని ఓట్లమూలంగా, యీ ఫలితాన్ని ప్రకటించటంలో విలంబన జరిగింది.

(చెంగనూర్, కొత్తిరక్కర, నాదపురం నియోజకవర్గాలలో) కమ్యూనిస్టు అభ్యర్థులు శ్రీయుతులు శంకరనారాయణన్‌తంబి, చంద్రశేఖరన్‌నాయర్, సి. హెచ్. కన్నన్, రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు. చెంగనూర్ నియోజకవర్గంలో పోటీ చేసిన పి. యస్. పి. అభ్యర్థికి ధరావతు నష్టం అయింది.

బొంబాయిలో అభివృద్ధి శాఖమంత్రి ఓటమి

బొంబాయి, మార్చి 7: ప్రత్యేక గుజరాత్ రాష్ట్ర స్థాపన ఆశయంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మహాగుజరాత్ జనతా పరిషత్తు కు యివాళ చెప్పుకోదగ్గ విజయం లభించింది.

నదియాడ్ దక్షిణ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగ పోటీచేసిన రాష్ట్ర అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్‌ను, స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ మహేంద్ర దేశాయ్ సుమారు 4 వేల ఓట్ల తేడాలో ఓడించి శాసన సభకు సెగ్గారు. శ్రీ దేశాయ్‌ని పరిషత్తు సమర్థించింది.

శ్రీ పటేల్‌కు 20,302 వోట్లు రాగా శ్రీ మహేంద్ర దేశాయ్‌కు 24,048 ఓట్లు వచ్చాయి. నదియాడ్ నియోజకవర్గాన్ని ఉభయవర్గాలబలాబలాలకు గీటురాయిగా భావించి, రెండు పక్షాలవారు తీవ్రంగా కృషిచేశారు.

ఇదేవిధంగా కేంద్రమంత్రులు శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, ఖండూభాయ్ దేశాయ్‌లు పోటీచేస్తున్న లోక్‌సభ నియోజకవర్గాలను రాష్ట్ర విద్యామంత్రి శ్రీమతి ఇందుమతి చిమన్‌లాల్ పోటీ చేస్తున్న శాసనసభి నియోజకవర్గాన్ని కీలకస్థానాలుగా భావించి, ఉభయులు మిక్కిలి పట్టుదలతో విజయం కోసం నిర్విరామంగా పనిచేస్తున్నారు.

శ్రీ మహేంద్రదేశాయ్, శ్రీ బాబూభాయ్ పటేల్ మధ్య తీవ్ర పోటీ జరిగింది. శ్రీ దేశాయ్‌కి విరుద్ధంగా, వీరి తల్లి కాంగ్రెస్‌ను బలపరుస్తూ గొప్ప ప్రచారం కొనసాగించింది.

కమ్యూనిస్టుల ప్రథమ విజయం

రాత్రి 10 గంటలవరకు ప్రకటించిన మరో 22 స్థానాల్లో 15 కాంగ్రెస్ కైవసం చేసుకున్నది.

అయితే నాసిక్ జిల్లాలోని దిండోరి ద్విసభ్య నియోజక వర్గంలో రెండు సీటులను కమ్యూనిస్టు పార్టీ సాధించింది. బొంబాయి రాష్ట్రంలో కమ్యూనిస్టు మెజారిటీ యిదే ప్రథమం. ప్రజాసోషలిస్టు పార్టికి రెండు స్థానాలు జారాయి. స్వతంత్రులు 3 స్థానాలను గెలుపొందారు. వీరిలో యిద్దరికి మహారాష్ట్ర జనతా పరిషత్తు మద్దతు ఉన్నది. విజాపూర్ (ఉత్తర) నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ గంగారాంరావల్ కాంగ్రెస్ అభ్యర్థికంటె 23 వేల ఓట్లను అధికంగా సాధించి రాష్ట్రశాసనసభకు గెలుపొందారు.

రాష్ట్రంలో యింతవరకు వెల్లడి అయిన మొత్తం 84 స్థానాల్లో కాంగ్రెసు 58, పి. యస్. పి. 5, కర్షక కార్మికపక్షం 6, కమ్యూనిస్టులు 2, జనసంఘం 1, స్వతంత్రులు 11 స్థానాలను గెలుచుకున్నారు.

కాశ్మీరులో యిలా 8 స్థానాలకు పోటీ

శ్రీనగరు, మార్చి 7: శాసనసభలో కాశ్మీరులోయకు కేటాయించిన 43 స్థానాలలోను 35 స్థానాలను జాతీయ మహాసభ పోటీలేకుండా గెల్చుకున్నందున 8 నియోజక వర్గాలలో మాత్రం ఇక పోటీ జరుగుతుంది. ప్రజా సోషలిస్టు స్వతంత్ర అభ్యర్థులతో సహా 17 మంది పోటీ చేస్తున్నారు. శాసనసభ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్ రంజుపై ఇద్దరు పోటీచేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో కమ్యూనిస్టు గెలుపు

భోపాల్, మార్చి 7: భోపాల్ నగర నియోజకవర్గం నుంచి కమ్యూనిస్టు అభ్యర్థి ఖాన్ మకీర్ ఆలీ సుమారు 10 వేల ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుత శాసనసభ్యుడు అయిన శ్రీ అయిజాజ్ ఉద్దీనును ఓడించి రాష్ట్ర విధానసభకు సెగ్గారు. ఈ నియోజకవర్గంలో విజయం కోసం ఉభయులు బహుపట్టుదలతో పనిచేశారు.

గ్వాలియర్‌లో గూడా కమ్యూనిస్టు పార్టికి మరోస్థానంలభించింది. ఇక్కడి పార్టీ అభ్యర్థి శ్రీరామ్ చంద్ర సర్వాన్కే, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి క్రాంతీ దేవిని 5529 ఓట్లతో ఓడించి విధాన సభకు సెగ్గారు.

ఇదేవిధంగా దిబియా నియోజకవర్గంలో గూడా కాంగ్రెస్‌కు ఓటమి సంభవించింది. ఇక్కడి రెండుస్థానాలలో ఒకటి స్వతంత్ర, మరొకటి పి.యస్. ఒక వెళ్లాయి.

ఈ 4 స్థానాలు చెయిజారిపోయినప్పటికి మిగతా 9 స్థానాలను కాంగ్రెస్ స్వాధీనం చేసుకున్నది.

ఇవాళ విజయులైన కాంగ్రెస్ నాయకుల్లో రాష్ట్ర రెవెన్యూ స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ బి. ఏ. మండ్లాయ్ ముఖ్యులు. వీరు 22 వేల ఓట్ల తేడాతో జనసంఘం అభ్యర్థిని చిత్తుగా ఓడించి రాష్ట్ర శాసనసభకు గెలుపొందారు.

పంజాబ్‌లో కమ్యూనిస్టులకు 2

అంబాలా మార్చి 7: పంజాబ్‌లో కమ్యూనిస్టులు కొద్ది వోట్ల తేడాతో రెండు స్థానాలను సాధించగలిగారు. అయితే కాంగ్రెసుకు మరో 8స్థానాలు లభించటంవల్ల యీ పార్టీబలం 65 కు పెరిగింది. కాంగ్రెస్ యింకా 18 స్థానాలను సాధిస్తే, 154 మందిసభ్యులు గల రాష్ట్ర విధాన సభలో కాంగ్రెస్ పార్టికి పూర్తి సంఖ్యాబలం చేకూరుతుంది.

కేరళలో కాంగ్రెసుకు మరో స్థానం

తిరువేంద్రం, మార్చి 8: కారికోడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీమతి కుసువం జోసెఫ్, స్వతంత్ర అభ్యర్థిని 8 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓడించి రాష్ట్ర శాసనసభకు ఎన్నిక అయినారు.

ఇప్పటికి ఆ రాష్ట్రంలో వివిధపార్టీల బలాబలాలు యీ విధంగా ఉన్నాయి.

కాంగ్రెస్ 16, కమ్యూనిస్టు 12, పి యస్ పి 7, స్వతంత్ర 1.

అస్సాంలో 6 కు 5 కాంగ్రెస్ వశం

గౌహతి, మార్చి 7: అస్సాంలో యివాళ తెలిసిన 6 స్థానాలకు కాంగ్రెస్ వశమైనాయి. ఈ అయిదుగురిలో ముగ్గురు స్త్రీ సభ్యులు.

మిగిలిన ఒక్క స్థానాన్ని పి. యస్. పి. సాధించింది.

అస్సాం శాసనసభలో కాంగ్రెస్‌కు పూర్తి సంఖ్యాబలం సిద్ధించిటానికి యింకా 4 స్థానాలు మాత్రం లభించవలసి ఉన్నది.

ఒరిస్సాలో 9 కి 4 కాంగ్రెసుకు

కటక్, మార్చి 7: ఇవాళ ఒరిస్సాలో తెలిసిన 9 స్థానాలకు కాంగ్రెస్ నాలుగు స్థానాలను మాత్రం సాధించగలిగింది. మిగతా 5 లో, గణతంత్ర పరిషత్తు 3, ఝార్ఖండ్ పార

సంయుక్తమహారాష్ట్ర సమితితో విభేదాలు

[redacted] పార్టీకి లేవని డాంగే ప్రకటన

బొంబాయి, మార్చి 6 : విధానాలకు సంబంధించిన ప్రాతిపదిక అంశాలపై కమ్యూనిస్టు పార్టీకి సంయుక్త మహారాష్ట్ర సమితికి తీవ్ర విభేదాలు, లేవని, కమ్యూనిస్టు నాయకుడు, సమితి అధ్యక్షుడు, శ్రీ యస్. ఎ. డాంగే, నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు. జనసంఘం, హిందూమహాసభ, వంటి మత సంస్థలు కూడా యీ సమితిలో వున్నప్పటికీ కమ్యూనిస్టుపార్టీ చేరడానికిగల కారణం అది ఏకభాషా రాష్ట్ర వాదాన్ని సమర్థించడమే నన్నారు. కనీస కార్యక్రమాన్ని అన్ని పక్షాలు ఆమోదించాయని తెలిపారు. ఉత్తరబొంబాయి లోక్‌సభ నియోజక వర్గం ఎన్నిక ప్రస్తావిస్తూ భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని తమ పార్టీ సమర్థిస్తూనే వున్నదని, అయితే దానికీ, శ్రీ కృష్ణమీనన్‌ను వ్యతిరేకించడానికి సంబంధంలేదని, అలాగే యీ నియోజకవర్గ ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ పీటర్ ఆల్వారెస్‌ను బలపర్చడానికి హంగరీ సమస్యను ఆ పార్టీ ప్రస్తావించడానికి, సంబంధం లేదని, ఇది చాలా తప్పు అని శ్రీ డాంగే అన్నారు.

శ్రీ ఆల్వారెస్ అభ్యర్థిత్వాన్ని సంయుక్తమహారాష్ట్ర సమితి బలపరుస్తున్నది.

కాశ్మీరు ముఖ్యమంత్రికి అభినందనలు

శ్రీనగరు, మార్చి 6 : కాశ్మీర్ శాసనసభకు పోటీలేకుండా ఎన్నికైనందుకు ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మద్‌ను అభినందిస్తూ దేశం నలుమూలలనుంచి తంతి సందేశాలు వస్తున్నాయి. అనేకమంది నేడు ఆయనను స్వయంగా కలుసుకుని అభినందించారు.

జాతీయ మహాసభ తరఫున ఎన్నికల ప్రచారానికి శ్రీ బక్షీ నేడు జమ్ముకు బయలుదేరారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

1-5-57 నుండి 30-4-58 వరకు ఒక సం॥నకు యోగ్యతాపత్రములు కత్తిరించి, కట్టుబడుకున్న యితర రెస్టిక్ మెంటు అనగా టోపీలు, బోటులు, వగైరా నష్టాయి చేయబడుకున్న, సీలువేసిన టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు దక్షిణ రైల్వే, అయనావరంపోస్టు, మద్రాసు-[illegible] తేదీన మ॥ 8 గం॥ లోగా చేరగలట్లు పంపబడెను. నిర్ణీతముంచిన టెండరు ఫారములు, కాపీ [illegible] రు 10/- వంతున రొఖముగా లేదా సం. పి. ద్వారా చెల్లించి పొందవచ్చును. ఇతరవిధముగా పొమ్ము పంపిన అంగీకరింపబడదు.

టెండరు ఫారములు 26-3-57 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పైన బట్వాడా చేయబడును.

పి. ఎస్. తలాటి,
కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

ఈసారి అన్ని నియోజకవర్గాల్లో అపూర్వమైన ఉత్సాహం

చాలాచోట్ల నూటికి 50, 60 వంతులు ఓట్లు పోలైనాయట

హైదరాబాదు, మార్చి 7 : ఈరోజున ఆంధ్రప్రదేశ్‌లో 26 లోక్‌సభా నియోజక వర్గాలలో పోలింగు జరిగినది. తెలంగాణ ప్రాంతంలో 14 శాసనసభా నియోజక వర్గాలలో 17 స్థానాలకుకూడా లోక్‌సభ ఎన్నికలతోపాటు జరుగుతున్నది. ఈ నియోజక వర్గాలన్నిటిలో మొత్తం దాదాపు 35 లక్షలమంది ఓటర్లు ఉన్నారు.

పోలింగు ప్రశాంతంగా జరిగినది. ఈరోజు ఓటర్లు చాల ఉత్సాహంతో పోలింగులో పాల్గొంటున్నట్లు ముఖ్యంగా శ్రీకాకుళం నియోజక వర్గంలో అధికోత్సాహం ప్రదర్శిస్తున్నట్లు వార్తలు వచ్చినవి.

తెనాలి

తెనాలి లోక్‌సభ నియోజకవర్గంలోని గుంటూరు శాసనసభా నియోజకవర్గంలో పోలింగు చాలచురుకుగా సాగుతున్నది. మధ్యాహ్నానికి నూటికి 50 వంతుల ఓట్లు పోల్ అయినవి. సాయంకాలానికి 75 వంతులవరకు పోల్ కావచ్చు. స్త్రీలు మరీ ఉత్సాహంగా ముందుకు వచ్చి ఓట్లు వేస్తున్నారు. ఓటర్లు అన్ని కేంద్రాలవద్ద ఉదయం నుంచి బారులు తీర్చి ఉన్నారు.

ఈ నియోజక వర్గంలో కాంగ్రెసుకు పదివేల ఓట్లు మెజారిటీ రావచ్చునని తెలుస్తున్నది.

విజయనగరం

విశాఖపట్టణం లోక్‌సభ నియోజకవర్గంలో చేరిన విజయనగరం శాసనసభా నియోజక వర్గంలో పోలింగు నేటి ఉదయం చాల మందంగా ఉన్నది. ఇంత మందంగా తితిమ్మా నియోజకవర్గాలలో ఎక్కడా పోలింగు జరిగి ఉండదని చెప్పవచ్చు. ఉదయం పది గంటలకు నూటికి ఎనిమిది వంతుల ఓట్లు మాత్రమే పోల్ అయినవి. ఇది విజయనగరం పట్టణంలో పరిస్థితి.

గ్రామాలలో కొంత చురుకుగా పోలింగు సాగుతున్నట్లు వార్తలు వచ్చినవి.

ఈ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ ఎమ్. వి. కృష్ణారావు, సోషలిస్టు అభ్యర్థి శ్రీ పి. వి. జె. రాజు, స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ లంక సుందరం పోటీచేస్తున్నారు. అభ్యర్థులు అన్ని ప్రాంతాలలో పోలింగు ఏర్పాట్లు పరిశీలిస్తూ తిరుగుతున్నారు. పోలింగు ప్రశాంతంగా ఉన్నది.

కాకినాడ

కాకినాడ ద్విసభ్య నియోజకవర్గంలోని రామచంద్రపురం శాసనసభా నియోజక వర్గంలో మధ్యాహ్నానికి నూటికి 25 వంతుల ఓట్లు పోల్ అయినవి. రామచంద్రపురం, ఉండూరు, కుప్పవరం ప్రాంతాలలో పోలింగు చురుకుగానే ఉన్నది. తితిమ్మా ప్రాంతాలలో కొంత మందంగా ఉన్నది.

ఎవరు గెలిచినా ఒకటే

14 గ్రామాల ఓటర్ల ఉదాసీనం

పిలిబిత్, మార్చి 6 : హిమాలయ పర్వత ప్రాంతంలోని 14 గ్రామాల వోటర్లు అసలు వోట్లు వేసేందుకే రాలేదు.

"అంతా ఒకటే. ఎవరు గెలిచినా పెద్ద భేదం వుండదు. అందరి మాటలు వింటూ నేవున్నాం సభిలలో" అని వీరు చెప్పారు.

580 మంది వోటర్లు రావలసిన ఒక కేంద్రానికి 9 మంది మాత్రం వచ్చారు.

ఖాళీ పెట్టెలు

జయపూరు, మార్చి 6 : దుంగార్‌పూర్ పోలింగు కేంద్రంనుంచి ఖాళీ పెట్టెలు మాత్రమే తిరిగి వచ్చాయి. వేయిమందికి ఎవరూ వోటువయ్యలేదు. ఉద్యోగులు 8 ఎంటలసేపు వేచి వున్నారు.

అందుల అంగవిహీనుల వోటు

అలహాబాదు, మార్చి 6 : సుమారు 100 మంది అంధులు, అరఛేజను మంది అంగవిహీనులు నేడు ఛైయిల్ నియోజకవర్గంలో వోటుచేశారు.

బ్యాలెట్ పత్రంపై వ్రేలి ముద్రలు

పాట్నా, మార్చి 6 : గుర్తు ఫత్రాలపై తీసుకోవలసిన వేలిముద్రలు పొరపాటున బ్యాలెట్ పత్రాలపై తీసుకున్నందున రాంచీ సదర్ నియోజక వర్గంలోని మెస్రా పోలింగుకేంద్రంలో తిరిగి పోలింగు మార్చి 12న జరుగుతుంది.

పోలింగుఉద్యోగి మరణం

గౌహతి, మార్చి 6 : పోలింగు వుద్యోగి ఒకరు ఇంటికి తిరిగి వస్తూండగా ఆయనకారు రోడ్డు మళుపులో తలక్రిందులుగా పడిపోయినందున మరణించాడు. 11 మందికి గాయాలు తగిలాయి.

110ఏండ్ల వృద్ధురాలివోటు

మంగుళూరు, మార్చి 6 : కర్కాల్ నియోజక వర్గంలోని వరంగామునియల్ పోలింగు కేంద్రానికి 110 సంవత్సరాల వృద్ధురాలువచ్చి వోటువేసి వెళ్ళింది. ఈమె పేరు నుక్కి. చాలా బలహీనంగ వుండటంవలన ఈమెను యీమె 70 ఏండ్ల కూతుళ్లిద్దరు మోసుకొచ్చారు.

నెహ్రూ నియోజకవర్గంలో మందంగా పోలింగ్

అలహాబాదు, మార్చి 6 : ఫెయిల్ ద్విసభ్య నియోజక వర్గంలో పోలింగు నేడు చాలా మందంగా జరిగింది. ఇది ప్రధాని శ్రీ నెహ్రూ పోటీచేసే ఫూల్‌పూర్ నియోజకవర్గంలోనిది. నూరింట 35 వంతులు మాత్రమే వోట్లు వేశారు.

బొంబాయిలో కాంగ్రెస్ మరో 2 స్థానాలు

నాగపూర్, మార్చి 7 : బుల్ఢానా జిల్లాలోని తేచిఖీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి యస్. పి. పావర్ నలుగురు ప్రత్యర్థులను ఓడించి, 11 వేల పైచిలుకు ఓట్లతేడాతో శాసనసభకు ఎన్నిక అయినారు.

అయితే దిండోరీ ద్విసభ్య నియోజక వర్గంలో రెండుస్థానాలను సంయుక్తమహారాష్ట్రసమితి సాధించింది. ఈ నియోజకవర్గంలో సమితి అభ్యర్థులు శ్రీ యమ్. ఆర్. యఫ్. యస్. దావ్‌కర్ శ్రీ ఆర్. పి. బాగుల్, 5 వేల పైచిలుకు ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి రాష్ట్రశాసనసభకు గెలుపొందారు. ఝూలాత్ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హోదీలాల్ నర్సింగ్‌బాయ్ కంజీబాయ్ 8 వేల ఓట్లు తేడాతో నెగ్గారు.

మైసూరులో మరో 3 స్థానాలు

బెంగుళూరు, మార్చి 7 : రాయచూరు జిల్లాలోని సుస్గీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పుండలీకప్ప ఈశ్వరప్ప సుమారు 11 వేల వోట్లతో స్వతంత్ర అభ్యర్థిపై విజయం సాధించారు. హుబ్లి, బిరూపాక్షీపూర్ నియోజక వర్గాలనుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసిన శ్రీ యస్. ఘరుడ్డీక్, శ్రీ యస్. కరియప్ప శాసనసభకు నెగ్గారు.

కేరళలో మరో కమ్యూనిస్టు గెలుపు

తిరువేంద్రం, మార్చి 7 : చెలనున్నూర్ నియోజకవర్గం కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ ఆర్. శంకర నారాయణన్ తంబి సుమారు 6 వేల వోట్ల తేడాతో కెరళ శాసనసభకు ఎన్నికయినారు. దీనితో కమ్యూనిస్టుల సంఖ్య 10 కి పెరిగింది. ఒంటరిగా పోటీచేసిన 30 స్థానాలలో కాంగ్రెసుకు 12 లభించాయి.

క్రీడారంగం:

ప్రపంచ టేబుల్ టెన్నిస్‌లో భారతజట్టు గెలుపు

స్టాక్‌హోమ్, మార్చి 7: ప్రపంచ టేబుల్ టెన్నిస్ టూర్నామెంటులో భారతజట్టు ఈరోజున స్విట్జర్లాండును, బెల్జియమ్‌ను ఓడించారు. స్విట్జర్లాండు తోహోటలో భారతజట్టు 5-1 స్కోరుతోను, బెల్జియమ్‌తో హోటలో 5-3 స్కోరుతోను గెలుపొందారు.

స్వేత్‌లింగ్ కప్ పురుషుల టీమ్ పోటీలలో మాత్రమే భారతజట్టు పాల్గొంటున్నారు. మొదటి వర్గంలో భారతదేశం ఉన్నది.

బ్రిటన్ నిజాయతీపై భారత సందేహాలు

ఋజువయ్యాయని కాశ్మీర్‌మంత్రి ప్రకటన

శ్రీనగర్, మార్చి 7 : కాశ్మీర్ విషయంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదులు భారత దేశానికి వ్యతిరేకంగా కుతంత్రాలు పన్నుతున్నారని సందేహమాత్రంగా మనం అనుకుంటున్న విషయం, ఇటీవల పాకిస్తాన్ ప్రధాని శ్రీ సురావర్దీ చేసిన ప్రసంగంవల్ల స్థిరపడిందని రాష్ట్ర అభివృద్ధి శాఖమంత్రి శ్రీ యస్. ఎల్. సరాఫ్ నిన్న పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు: "శ్రీ సురావర్దీ మాటలవల్ల కాశ్మీర్ భూభాగంలో సమితి సేనలను పంపాలని బ్రిటన్, దానితోపాటు మరికొన్ని పశ్చిమదేశాలూ ఇటీవల భద్రతామండలి సమావేశాలలో చేసిన తీర్మానాల అంతరార్థం ఏమిటో ఇప్పుడు స్పష్టంగా తెలిసింది."

"కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం. ఈవిషయంలో ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయమే ప్రతి భారతీయుడికీ ఉంది. భారతదేశంలోని ఒక రాష్ట్రానికి ఎంతటి రక్షణ లభిస్తుందో కాశ్మీర్‌కు కూడా అంతా లభిస్తుంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ద్వారా తిరిగి మరొకమారు కాశ్మీరీలు తాము శ్రీ నెహ్రూ నాయకత్వాన్ని వాంఛిస్తున్నట్లు వ్యక్తపరిచారు. పాకిస్తాన్ పరిపాలకులు ఇకనైనా యథార్థాన్ని గుర్తించి, సామ్రాజ్యవాదులను తృప్తిపరచటానికి లక్షలకొలదీ బీదప్రజలను హింసించకుండా ఉండటం మంచిది. భారతదేశం భద్రతనూ గౌరవాన్నీ కాపాడేందుకు మనమంతా కృతనిశ్చయులమై ఉన్నాం."

భద్రతా మండలి ప్రతినిధిగా భారతదేశంతో మంతనాలు జరపటానికి త్వరలోరానున్న శ్రీ జారింకుకు ఉచితమైన రీతిగా స్వాగతి, మర్యాదలు జరుగుతాయని శ్రీ సరాఫ్ అన్నారు.

సర్వీసెస్ లీగ్ హాకీ ఛాంపియన్‌షిప్

బొంబాయి, మార్చి 7 : సర్వీసెస్ లీగ్ హాకీ టూర్నామెంటులో విమాన బలానికి, దక్షిణప్రాంతి పదాతిబలానికి జరిగిన ఆఖరి ఆట ఈరోజున డ్రా అయినది. 2 వోటులు గెలుపొంది, తితిమ్మా 2 వోటిలలో డ్రా చేసిన విమాన బలం జట్టు ఛాంపియన్‌షిప్ ట్రోఫీ గెలుపొందారు.

కాంగ్రెసు పై చిత్తూరు స్వతంత్ర అభ్యర్థి విమర్శ

కోళిహాన్ సి మార్చి 5: దేశానికి స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వం ప్రజల పట్ల తనకు కల బాధ్యతలను విస్మరించిందనీ, ప్రథమ పంచవర్ష ప్రణాళిక వల్ల కగిలినఫలితం శూన్యమనీ చిత్తూరు వార్డు మెంటరీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సి. వి. ఎల్. నారాయణ ఇక్కడ జరిగిన బహిరంగ సభలో విమర్శించారు.

సభికు కమ్యూనిస్టు పక్ష కార్యకర్త శ్రీ పి. వెంకటప్పయ్య అధ్యక్షతన వహించారు:

కాంగ్రెసు వారు శ్రీ నెహ్రూ పేరు చెప్పుకుని, మహాత్ముని పేరు చెప్పుకుని ఓట్లు తెచ్చుకోవాలని ప్రయత్నించటం సవ్యంగా లేదని, కాంగ్రెసు సంస్థలో దక్షిణాది వారికి స్వాతంత్ర్యం లేదనీ శ్రీ నారాయణ అన్నారు. సభాధ్యక్షుడు తమ ప్రసంగంలో కాంగ్రెసును ఓడించటమే తమ పార్టీలక్ష్యమన్నారు (స్వ. వి.)

నల్లగొండ, యల్లారెడ్డిలలో విద్యుద్దీపాలు

హైదరాబాదు, మార్చి 7 : నల్లగొండలో విద్యుచ్ఛక్తి దీపాలకు విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు ఈ నెల 2వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. యల్లారెడ్డిలో విద్యుచ్ఛక్తి దీపాలకు ఈ నెల 3వ మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, మార్చి 7: రాష్ట్రీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ తెజవాడ గోపాలరెడ్డి, శ్రీ యశ్వంతసింగ్ గవర్నరును నిన్న సందర్శించారు.

హైదరాబాదులోని పిల్లల సహాయక సంస్థ తన ఒక కార్యవర్గం శ్రీమతి కుసుమ్ త్రివేదిని నిన్న కలుసుకున్నారు.

ఆకాశవాణి

ఆదివారం, మార్చి 10

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్, 7 తెలుగు వా. 7-15 కార్యక్రమ వివరణ 7-30 భక్తి సంగీతం 7-45 క. వా. 8 ఆంగ్ల వా. 8-15 హిందీ వా. 8-30 హిందూస్థానీ సంగీతసారం 8-45 భజనలు 9 పిల్లల కార్యక్రమం (హిందీ, ఉర్దూ) 9-45 బాలవినోదం 10-30 ప్రసంగిని వేదిక 10-35 వయొలిన్ 11 తిల్లా 11-15 చిదంబర్ రావు దేశవాండె 11-30 నినోద కార్యక్రమం (హిందీ).

మ॥ 12-30 ఫిల్మ్‌గానే, 12-50 మ. వా. 1 సితార్ 1-30 గీతిమాధురి 1-50 తెలుగు వా.

సా॥ 5.30 గీత్ 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 మరాఠీలో కార్యక్రమం 6-30 గ్రామసీమ 7 తెలుగు వా. 7-15 గ్రామసీమ 7-30 వయొలిన్ 8-30 ఆం. ప్రసంగం (ఢిల్లీనుంచి రిలే) 8-45 సుగమ్ సంగీత్ 9 ఆంగ్ల వా. 9-15 ఉ. వా. 9-30 రసమయి 9-45 సుగమ్ సంగీత్ 10 సితార్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6.35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 సంగీత శిక్షణ 7.30 మృచ్ఛకటిక నాటక ఘట్టాలు (సింగిలి లక్ష్మీకాంతం) 8 ఆం. వా. 8-15 గీతావళి 8-30 అమరవాణి.

మ॥ 1 విశోద కార్యక్రమం (మద్రాసునుంచి రిలే) 1-30 గానసుధ 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 సుగమ్ సంగీత్ 2-15 ఆటవిడుపు (మద్రాసునుంచి రిలే).

సా॥ 5-30 చీరాల వెంకటేశ్వర్లు 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 పొరుగుమనిషి (నాటిక) 7 తె. వా. 7-15 గీతావళి 7-45 సంప్రదాయ నాటక సంగీతం 8 చీరాల వెంకటేశ్వర్లు 8.30 ఆం. ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే) 8-45 ఫిల్మ్‌గీతాలు 9 ఆం. వా. 9-15 గీతావళి 9-30 విజయవిలాసం (తాపీ ధర్మారావు సమీక్షు), 9-45 శ్రోతలు కోరిన పాటలు, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1, 31.28 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 తె. వా. 7-30 ఉదయగానం 8 సి. ఎస్. జయరామన్.

మ॥ 1 వాద్యగోష్ఠి 1-30 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమాలిక 2 తె. వా. 2-10 సుగమ్ సంగీత్ 2-30 భక్తి గీతావళి 3 ఎస్. ఎల్. నాగసరస్వతి.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5 30 కె. ఎం. సుబ్రహ్మణ్యం 6 ప్రాంతీయ వా. 6-15 రూపకం (తమిళం) 6-35 వీణ 7-15 తె. వా. 7-30 కదంబ నిగప్పి 8-30 వయొలిన్ 9 సి. వి. కృష్ణమూర్తి 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎవలె, 7. తె. వా., 7-15 పాపామలర్, 8. ఆం. వా., 8-15 మలయాళ కార్యక్రమం, 8-30 సుప్రభాతం (విజయవాడ నుంచి రిలే) 8-45 కన్నడ నాటిక.

మ॥ 1. ఎవలె, 1-30 ఆం. వా., 1-40 గీతికాహారం, 1-50 తె. వా., 2. వేణువు, 2-15. ఆటవిడుపు, 3. ఎవలె.

సా॥ 5. ఎవలె, 5-50 స్థానిక ప్రకటనలు, 6. ఆం.వా., 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 పొరుగుమనిషి (నాటిక) 7. తె. వా., 7-15 తుకారామ్ నాటక ఘట్టాలు (ఏకపాత్రాభినయం), 7-30 శ్రోతల పరిచయం, 7-45 నిలయ విద్వాంసుడు, 8-30 ఆం. ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే), 8-45 ఎవలె, 9. ఆం. వా., 9-15 ఆం. ప్రసంగం, 9-30 విజయవిలాసం (తాపీ ధర్మారావు సమీక్షు), 9-45 శ్రోతలు కోరిన పాటలు, 10-30 ప్రసార సమాప్తి.

కృష్ణమీనన్‌పై జయప్రకాశ్ విమర్శ

సమితిలో అపజయాలకు కారణమని ఆరోపణ

బొంబాయి, మార్చి 7: శ్రీ కృష్ణమీనన్ చేతుల్లో మన విదేశాంగ విధానం నెడిపోలోంది అన్న భావాన్ని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఒక ప్రకటనలో వెలిబుచ్చారు.

బొంబాయిలో లోక్‌సభ ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని, పి, యస్. పి. అభ్యర్థిని బలపరుస్తూ మీనన్‌ను ఓడించడం, భారతదేశాన్ని కాని భారత దేశం విధానాన్ని కాని ఓడించడంకాదని శ్రీ నారాయణ్ వాదించారు. సమితిలో మన అపజయాలకు శ్రీ మీనన్ చాలా వరకు కారణం అన్న ఆరోపణను గూడా ఇందులో ఆయన చేశారు.

ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో శ్రీ మీనన్‌తో ప్రజాసోషలిస్టు పార్టీ తాలూకు శ్రీ పీటర్ ఆల్వారెస్ పోటీ చేస్తున్నారు. ఆయనను బలపరుస్తూ, శ్రీ నారాయణ్ ఒక ప్రకటన జారీచేశారు. దీన్ని ప్రజాసోషలిస్టుపార్టీ అచ్చుకొట్టించి పంచిపెడుతోంది.



హైదరాబాదు సికిందరాబాదు నగరాల్లో సోమవారం పోలింగు

10 నియోజకవర్గాలలో 32 మంది పోటీ

హైదరాబాదు, మార్చి 7 : హైదరాబాదునగరంలోని 8 శాసనసభ నియోజకవర్గాలలో సోమవారం పోలింగు జరుగుతుంది. ఈ ఎనిమిది నియోజకవర్గాలనుంచీ శాసనసభకు ఏడుగురూ, లోక్‌సభకు ఒకరూ ఎన్నిక కావలసి ఉన్నది. శాసనసభ 7 స్థానాలకూ 25 గురూ, లోక్‌సభ ఒక స్థానానికీ ముగ్గురూ పోటీచేస్తున్నారు.

సికిందరాబాదు నగరంలో రెండు శాసనసభ స్థానాలకూ, ఒక లోక్‌సభ స్థానానికీ కూడా సోమవారం పోలింగు జరుగుతుంది.

బీగంబజారు నియోజకవర్గంనుంచి శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. వి. నరసింగరావు పోటీలేకుండా ఎన్నికయినారు కనుక ఆ నియోజకవర్గంలో శాసనసభకు పోలింగుజరగదు. కాని లోక్‌సభ స్థానానికి పోలింగు జరుగుతుంది.

హైదరాబాదు నగరంలోని శాసనసభ నియోజక వర్గాలూ ఇవి: ముషీరాబాదు, సుల్తాన్ బజారు, అసఫ్‌నగరం, హైకోర్టు, మలక్‌పేట, యాకుత్‌పురా, పత్తేర్ ఘట్టీ, జూబిల్లీహిల్స్.

హైదరాబాదు నగరంలోని ముషీరాబాదు శాసనసభ నియోజక వర్గాన్ని సికిందరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో కలిపారు. కనుక ఆ నియోజకవర్గంలో పోలయిన వోట్లను సికిందరాబాదు లోక్‌సభ స్థానానికి పోటీచేసిన అభ్యర్థులకు పడినట్లు పరిగణిస్తారు.

హైదరాబాదు నగరంలోని 8 శాసనసభ నియోజక వర్గాలలోనూ మొత్తం 8, 38, 216 మంది వోటర్లున్నారు. వీరిలో, 1,72, 934 గురు పురుషులు, 1,65, 284 గురు స్త్రీలు. ఈ ఎనిమిది నియోజక వర్గాలతో నూ హైదరాబాదులో మొత్తం 349 పోలింగు కేంద్రాలను ఏర్పాటుచేస్తారు. వాటిలో మహిళలకు ప్రత్యేకంగా 17 పోలింగు కేంద్రాలుంటవి.

ఇరవై మంది స్త్రీలూ కూడా వోట్లు వేసే పోలింగు కేంద్రాలలో మహిళలు ప్రత్యేకంగా లోపలికివెళ్ళి బయటికి వచ్చే ఏర్పాట్లుంటవని హైదరాబాదు నగర రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎస్. దుర్గయ్య చెప్పారు. ఎన్నికల నిర్వహణ ఉద్యోగులుగా వ్యవహరించేందుకు తిగినంతమంది మహిళలు దొరక్కపోవడం వల్ల అన్నిచోట్లా స్త్రీలకు ప్రత్యేకంగా పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి వీలుకాకపోయిందన్నారు. ఇప్పుడు మహిళలకోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పోలింగు కేంద్రాలలో కూడా పురుషులే ఎన్నికల నిర్వహణ ఉద్యోగులుగా వ్యవహరించవలసి వచ్చిందని చెప్పారు.

హైదరాబాదు లోక్‌సభ 3 స్థానాలకూ పోటీ చేస్తున్న అభ్యర్థుల వోట్ల పెట్టెలను 295 పోలింగు కేంద్రాలలో మాత్రమే పెడతారు. ఎన్నికల నిర్వహణ సందర్భంలో దాదాపు వాలుగు వేలమందిని ఉద్యోగులుగా నియమిస్తారు? పోలింగు కేంద్రాలకు వచ్చే మహిళలకు సహాయపడేందుకు ప్రతి పోలింగు కేంద్రంలోనూ ఒక మహిళా ఉద్యోగి ఉంటారు.

లోక్‌సభ స్థానాల వోట్ల లెక్కింపు ఈ నెల 12 న మొదట ప్రారంభమవుతుంది. ఆ తరువాత శాసనసభ నియోజక వర్గాల వోట్ల లెక్కింపు జరుగుతుంది; 13 న పూర్తి అవుతుంది.

హైదరాబాదు నగరంలోని మొత్తం వోటర్లలో నూటికి యాభై అరవై మంది వోట్లు వేస్తారని అంచనా.

సికిందరాబాదు నగరం లోని రెండు శాసనసభ నియోజక వర్గాలూ అయిదు గురు అభ్యర్థులూ, లోక్‌సభ ఒక స్థానానికి ఇద్దరు అభ్యర్థులూ పోటీ చేస్తున్నారు.

బోబాయ్యం, రాజమండ్రి, గుంటూరు, మద్రాసు, హైదరాబాదు పిలుపు ననుసరించి రాక!

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" తయారుచేసినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విజ్ఞప్తిచేయదరు.

• విశాఖపట్టణం •
ప్రతినెల 10 మ॥ 2 నుండి సా॥ 7-30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు ఫోన్: 682

• రాజమండ్రి •
ప్రతినెల 11-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 5 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A

• విజయవాడ-2 •
ప్రతినెల 12 తేదీ వెల్‌కంహోటల్: సుమతి బిల్డింగ్, గాంధీనగర్ ఫోన్: 286

• గుంటూరు •
ప్రతినెల 13 వ తేదీ, ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు ఫోన్: 181

• మదరాసు •
ప్రతి నెల 14, 15 అంబాసిడర్ హోటల్, 191 జాంబజార్. ఫోన్: 84291

• హైదరాబాదు •
ప్రతి నెల 27 తేది, కాశ్మీరుహోటల్ కింగ్ కోఠీ రోడ్. ఫోన్: 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లుదురు.

"నవరత్న కల్ప వాడండి"
వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా కొమ్ముది విలువగల రాళ్లు కలిసినది.

నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, బొల్లి, నాడీవ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్తదోషం, దీర్ఘవ్యాధులు, నూత్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటిలేనిది.

ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

సెలెక్ట్ - (మద్రాసు)
తెనాలిరామకృష్ణ (తెలుగు)
ఎన్. టి. రామారావు, పి. భానుమతి, ఎ. నాగేశ్వరరావు.
రోజూ మ॥ 2-15, సా॥ 6, రా॥ 9-45

అమ్మకమునకు

భోర్డు 1946- 32.5 హా. వ. తాడేపల్లి వద్దనున్న కోకో 1942- 37 హా. వ. మద్రాసు వద్దనున్న అమ్మబడును. రెండున్నూ మంచిస్థితిలో నున్నవి.

—: వివరములకు :—
The East Coast Food Products Ltd., Post Box No. 112, Madras-1.

మెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లాలోని బోర్డు ఉన్నత పాఠశాలలకు కర్ర సామానులు, ఇనుప వీరువాలు వగైరా సప్లై చేయుటకు తేది 8-4-1957 వ తారీకున మధ్యాహ్నం 4 గంటలవరకు టెండర్లు ఏలూరు, పశ్చిమ జిల్లాబోర్డు ఆఫీసులో తీసుకొనబడును. ఇతర వివరములు కలిగిన టెండరు నోటీసు, ప్లానులు వగైరా టెండరు తేదీలోపుగ ఆఫీసు పనిచేయు దినములలో గ్రూపు లేక పెడ్యూలు 1 కి రు 2/- ల చొ॥ చెల్లించి పొందవచును. మొత్తము ఏడు గ్రూపులు కలవు.

(సం) కె. సుబ్బరాజు,
స్పెషల్ ఆఫీసరు.
డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసు, ఏలూరు.



జనరల్ శ్రీ నగేశ్‌కు, శ్రీమతి శ్రీ నగేశ్‌కు ఢిల్లీలో విడ్కోలు

పరిపాలక సిబ్బంది కళాశాల

హైదరాబాదులో ఆరునెలల్లో పని ప్రారంభం

హైదరాబాదు, మార్చి 8: హైదరాబాదులో భారత పాలక సిబ్బంది కళాశాల ఈ ఆగస్టు సెప్టెంబరులలో పని ప్రారంభిస్తుంది. ఉద్యోగ విరమణ చేస్తున్న సేనా ప్రధాని, జనరల్ ఎస్. ఎమ్. శ్రీ నగేష్ యీ కళాశాలకు ప్రధానాచార్యులుగా నియమితులయ్యారు. ఉద్యోగ విరమణకు పూర్వం రెండు నెలలు విశ్రాంతి తీసుకొని జనరల్ శ్రీ నగేష్ వచ్చే మే నెల 8 వ తేదీన యీ నూతన పదవిని స్వీకరిస్తారు.

కేంద్రప్రభుత్వమూ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషిగా యీ కళాశాల నెలకొంటున్నది. ప్రపంచంలోని యిలాంటి కళాశాలల్లో ఇది మూడవది. మిగిలిన రెండూ బ్రిటన్, ఆస్ట్రేలియాలలో ఉన్నాయి. పరిపాలన, నిర్వహణ వ్యవహారాలలో యీ కళాశాల త్రైమాసిక శిక్షణ తరగతులనునిర్వహిస్తుంది. జాతీయ జీవనంలోని వివిధ రంగాలలో పనిచేసే యువపాలకసిబ్బందిని ఒకచోట చేర్చి వారికి ఉమ్మడిగా తర్ఫీదు ఇస్తారు.

సాలీనా మూడు శిక్షణ తరగతులు

సాలీనా మూడు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఒక్కొక్కసారి 60మందికి తర్ఫీదు ఇస్తారు. పరిశ్రమలు, వాణిజ్యం, కార్మిక సంఘాలూ, విద్యా, శాస్త్రపరిశోధనారంగం, సాంఘిక సమాజ సంక్షేమ రంగాలూ, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలూ కలసి తమ ప్రతినిధులద్వారా యీ శిక్షణకు అభ్యర్థులను నిర్ణయిస్తారు.

తాము పనిచేస్తున్న సంస్థలూ, తిరిగి తాము పనిచేయగోరుతున్న సంస్థలనిష్ఠాన్నును అభ్యర్థులు పొందాలి. ఆ తరువాత యీ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలో అభ్యర్థులను నిర్ణయిస్తారు. అన్ని రంగాలవారికీ ప్రాతినిధ్యం లభించేటట్లు అభ్యర్థులను ఎంచుతారు.

అనువైనచోటు

హైదరాబాదు సర్వవిధాలా యిందుకు అనుకూలమైనది. మంచి శీతోష్ణస్థితి, పైగా తదితర పెద్దనగరాలలో లేని కొన్ని సదుపాయాలు ఇక్కడ ఉన్నాయి. దేశంలోని అన్నిప్రాంతాలవారూ సులభంగా చేరుకోవడానికి వీలైనప్రాంతం. రాష్ట్రప్రభుత్వ సౌజన్యంతో హైదరాబాదులోని సుందరమైన బెల్లా విస్టా భవనాలను దీనికోసం స్వాధీనం చేసుకున్నారు. కళాశాల నడపడానికి వీలుగా తగిన హంగులు కల్పిస్తున్నారు.

ఈ కళాశాల స్థాపనకు మూలం అఖిలభారత సాంకేతిక విద్యాసంస్థ సిఫార్సు. ప్రభుత్వ, వ్యాపార రంగాలకు పనికరించే పాలక సిబ్బంది శిక్షణ కళాశాలను ఉభయ రంగాల సంయుక్త సహాయ, సహకారాలతో నెలకొల్పాలనీ, ఆ కళాశాలను ఒక జాతీయ సంస్థగా అభివృద్ధి చేయాలనీ, 1956 లో అఖిలభారత సాంకేతిక విద్యా సంస్థ సిఫార్సు చేసింది.

కేంద్ర విద్యాశాఖ ఆ సిఫార్సును ఆమోదించింది. ఈ కళాశాల స్థాపనకు ప్రణాళికలనూ, అంచనాలనూ సిద్ధం చేయడానికి, అందుకు అవసరమైన తదితర చర్యలను తీసుకు నేందుకూ నాను అప్పటి వాణిజ్య, పారిశ్రామిక మంత్రి, శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షతక్రింద ఆయన ఒక ప్రణాళికా సంఘాన్ని నియమించారు.

సర్వాధికారాలుగల సంస్థ

సర్వాధికారాలు గల ఒక వ్యవస్థ అధ్యర్యంక్రింద యీ కళాశాలను నిర్వహిస్తారు. రిజిస్టర్డు సంఘంవలె పనిచేస్తుంది. డా॥ జాన్‌మత్తయ్ అధ్యక్షతక్రింద నెలకొల్పిన ఒక పాలక సంఘానికి యీ వ్యవస్థ నిర్వహణ బాధ్యత అప్పగించారు. ఈ సంఘంలో సభ్యులు శ్రీ లాలా శ్రీరామ్, శ్రీ జె. డి. బిర్లా, డా॥ జె. సి. ఘోష్ (ప్రణాళికాసమితి సభ్యుడు), శ్రీ జె. జె. గాంధి, (తాతా ఇనుము ఉక్కు కంపెనీ డైరెక్టరు), డా॥ ఎ. ఎల్. మొదలియార్, (మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు), ఆచార్య హుమాయూన్ కబీర్, (పార్లమెంటు సభ్యుడు), శ్రీ ఒ. టి. జెన్‌కిన్సు (వాణిజ్య, పారిశ్రామిక మండలుల అధ్యక్షుడు), శ్రీ కె. సి. మహేంద్ర, శ్రీ ఎల్. ఎస్. చంద్రకాంత్, (భారత ప్రభుత్వ విద్యాశాఖ సహాయ సలహాదారు.)

కేంద్ర ప్రభుత్వం యీ కళాశాలకు ప్రారంభంలో ఏడు లక్షల రూపాయల మొత్తాన్నీ సాలీనా మూడు లక్షల రూపాయల మొత్తాన్నీ ఇవ్వడానికి అంగీకరించింది. ఈ కళాశాల నిర్వహణకు అవసరం కాగల మిగతా పెట్టుబడి దేశంలోని వ్యాపార సంస్థల వద్దనుంచి విరాళాల రూపంలో లభించవలసిఉంది.

"అన్నయ్యకు బదులు..."

మొరాదాబాద్, మార్చి 7: "అన్నయ్య పట్నం వెళ్లాడు. అందుకని మా అమ్మ నన్ను వెళ్లి ఆ వోటు వేసి రమ్మంది" అంటూ ఒక యువకుడు నగర పోలింగుకేంద్రానికి తన అన్నగారి వేర వోటు వేసేందుకు వచ్చాడు.

కాని తాను అర్హుడుకానని ఆతనికి తెలుసు?

విదేశీ ప్రచారానికి చెవిఒగ్గవద్దు

భారతప్రజకు కృష్ణమీనన్ హితవు

బొంబాయి, మార్చి 7: "నేను ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడుతున్నాను. నేను పార్లమెంటులో కాంగ్రెసు సభ్యుడుగా వున్నాను. రాజకీయంగా, నా చరిత్ర ఏమిటో దేశం అంతకూ తెలుసు. దేశానికి నా చేసిన సేవ ఏమిటో గూడా అందరికీ తెలుసు" అంటూ శ్రీ కృష్ణమీనన్ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో తన్ను గూర్చి విన్పించిన విమర్శకు సమాధానం ఇస్తూచెప్పారు.

ఈ గోష్ఠిలో ఒక విలేఖరి ఇట్లా ప్రశ్నించాడు. మిమ్మల్ని గూర్చి ఒక విధమైన ప్రచారం సాగుతోంది. ఆ ప్రచారకులు మిమ్మల్ని కమ్యూనిస్టు అని, లేకపోతే కమ్యూనిస్టు బాటసారి అని అంటున్నారు. మీరు ఏమంటారు?"

శ్రీ మీనన్ ఇట్లా సమాధానం ఇచ్చారు. అమెరికాలో గూడా నన్ను ఇట్లాగే ప్రశ్నించారు. అప్పుడు నేను ఇచ్చిన సమాధానం ఇది. నేను ఏమైందీ నీకు సంబంధించిన విషయం కాదు.

నీకు అనవసరం, ఒకటి నిజం. నేను బాటరిసాని. నిన్న నే లండన్ నుంచి 30 మందితో కలసి ప్రయాణం చేస్తు వచ్చాను"

"సమితిలో అనేకసార్లు భారత దేశం రష్యాకు వ్యతిరేకంగా ఓటు చేసింది. అట్లాగే అమెరికాకు వ్యతిరేకంగా ఓటుచేసింది. ఒకప్పుడు, రష్యా, అమెరికాలు, రెండు కలిసి, భారతదేశానికి వ్యతిరేకంగా ఓటుచేసిన సందర్భాలు గూడా వున్నాయి. కాని నాకు ఇందులో ఇక్కడ ఆశ్చర్యాన్ని కల్గిస్తున్న సంగతి ఒకటి వుంది. విభిన్న ప్రచారానికి చెవి ఆప్పగిస్తున్న జనం మన దేశంలో వుండటమే నాకు ఆశ్చర్యంగా వుంది.

ఒకప్పుడు రష్యా, బ్రిటన్ లు కూర్చిన మిత్రుల్లాగా కలిసి పనిచేశారు. తిరిగి అట్లాపని చెయ్యరని ఎక్కడా లేదు."

"నేను కాంగ్రెస్ అభ్యర్థిని. నేను పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యుణ్ణి దేశానికి నాసేవ ఏమో, పేరే చెప్పుకోవాల్సిరాలేదు. అది అందరికీ తెలుసు. నన్ను ఇక్కడ బొంబాయి నుంచి ఎన్నికలకు పోటీ చేయవలసిందిగా కోరారు. ఈ నగరం బ్రహ్మాండమైనది. సర్వజనులకు ఆటపట్టయినది. నేను ఇక్కడ పుట్టినవాణ్ణి కాకపోయినా, ఇక్కడ జేవన్నుకాంగ్రెస్ నిలపెట్టింది. ఎన్నికలలో నిలబడ్డానికి భారత పౌరసత్వం ప్రధానంగాని, భాషకాదు. దేశసేవగాని, ధనం ప్రధానం కాదు. ప్రజలు ఈ విధంగా ఆలోచించాలి. కాకపోతే, దేశం ఐక్యమత్యం దెబ్బతింటుంది."

"ఐకమత్యం లేకపోతే, దేశం స్వాతంత్ర్యం సురక్షితం కాదు. భారత దేశం ఒక్కతన కోసమే స్వతంత్రంగా లేదు, ప్రపంచంలో సర్వపీడితే జనలోకానికి, ఈ దేశం అండగా బలంగా వుంటున్నది. ప్రపంచంలో భారతదేశం మామూలు దేశాల శ్రేణికి చెందిందికాదు. ఉన్నతశ్రేణికి చెందివుంది. ప్రపంచంలో సమస్థితిని నిల్పడానికి భారతదేశం కారణం అవుతున్నది. అందువల్లనే మనం ఆ ముఠా అని, ఈ ముఠా అని, వెళ్లికూడదు. వారిని, వీరిని పట్టుకొని వ్రేలాడ కూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి. స్వతంత్రంగా వ్యవహరించాలి. ఒకరు ఒత్తిడి పెడితే, తలవంచడం భారతీయుల రక్తంలో లేదు. ఇట్లు అని మనం ప్రపంచానికి స్పష్టంగా తెలియజెయ్యాలి"

"భారతదేశం ఇతరులకు ధర్మసూత్రాలు చెబుతూ, తానువాటిని పాటించడం లేదనే ఒక ప్రచారం బయలుదేరింది. ఈ ప్రచారంలో కొంత బెదిరింపుసూడా జోడుపడి వుంటోంది. అసలు ఈ ప్రచారం అంత అబద్ధ ప్రచారం ఇంకోటి లేదు. ఈ ఆరోపణ పచ్చి అసత్యం. ఇటువంటి ప్రచారాలను మనం ఎదుర్కొనాలి. ఇందుకు మనలో మనకు విశ్వాసం పెరగాలి. మనకాళ్లమీద మనం నిలబడాలి. ఏదో లక్ష్యాన్ని సాధించాలని, ప్రతి పనికిరాని మార్గాన్ని అనుసరించడం మన పనికాదు. లక్ష్యంకోసం, ఉపాయాన్ని కల్మషం చేయడం తగదు.

మార్చి 7 పోలింగు వివరాలు

కొత్తపేట

కాకినాడ ద్విసభ్య నియోజక వర్గంలోని కొత్తపేట శాసనసభా నియోజక వర్గంలో ఈరోజున పోలింగు జరిగినది. ఉదయం పోలింగు మందంగా ఉన్నది. కాని పదిగంటలు దాటిన తరువాత చురుకుగా సాగినది. రావులి, ఆత్రేయపురం, గోపాలపురం. పోలవరం కేంద్రాలలో గ్రామీణులు- పురుషులు స్త్రీలు కూడా చాల ఉత్సాహంతో పోలింగులో పాల్గొన్నారు.

కొత్తపేటలో మొత్తం 49862 ఓట్లలో 1100 వరకు మధ్యాహ్నానికి పోల్ అయినవి. గ్రామాలలో నూటికి 25 వంతులవరకు మధ్యాహ్నానికి పోల్ అయినవి.

రాష్ట్రప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ కళా వెంకటరావు అన్నిప్రాంతాలను దర్శించి, పోలింగు ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. కొత్తపేట నియోజక వర్గంలో కాంగ్రెసుకు మెజారిటీ తప్పక లభించగలదని తెలుస్తున్నది. (ఈనియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మొసలికంటి తిరుమలరావు.)

పుట్లూరు

అనంతపురం లోక్‌సభ నియోజక వర్గంలోని పుట్లూరు శాసనసభ నియోజక వర్గంలో నూటికి 50 వంతుల ఓట్లపైగా నేడు పోల్ అయినవి. పోలింగు ప్రశాంతంగా సాగినది. ఈ నియోజక వర్గంలో కాంగ్రెసుకు, కమ్యూనిస్టులకు ముఖాముఖి పోటీ. కాంగ్రెసు అభ్యర్థిగా ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడుగా ఉన్న శ్రీ పైడి లక్ష్మయ్య, కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ తరిమెల నాగిరెడ్డి పోటీ చేస్తున్నారు.

ఈ నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా ఉంటుందని తెలుస్తున్నది.

ఎమ్మిగనూరు

అదవాని లోక్‌సభ నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు శాసనసభా నియోజకవర్గంలో ఈరోజు మధ్యాహ్నానికి నూటికి 45 వంతుల ఓట్లు పోల్ అయినవి. గుడికల్లులో మధ్యాహ్నానికే పోలింగు దాదాపు ముగిసినది. ఈ నియోజకవర్గంలో సాయంకాలానికి సుమారు 55 వంతుల ఓట్లు పోల్ అయిఉండవని వివిధ కేంద్రాలనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. వాటిలో దాదాపు 75 వంతుల ఓట్లు కాంగ్రెసుకు లభించినట్లు కూడా తెలుస్తున్నది.

ఉండి

గుడివాడ లోక్‌సభ నియోజకవర్గంలోని ఉండి శాసనసభా నియోజకవర్గంలో ఉదయం పోలింగు చాలా మందకొడిగా సాగినది. అపరాహ్ణం కొంచెం చురుకుగా ఉన్నది. ఆకివీడులో నూటికి 50 వంతులు. అయిభీమవరం, చెరుకుమిల్లి, ఏలూరుపాడు, దుండగడప, తిదితిర ప్రాంతాలలో 40 వంతులు పోల్ అయినవి. మెజారిటీ కాంగ్రెసుకి లభిస్తుందని తెలుస్తున్నది.

ఈనియోజకవర్గంలో పురుషులకన్నా అధికంగా స్త్రీలు ఓటు చేసినట్లు తెలుస్తున్నది.

ఏలూరు

ఏలూరు లోక్‌సభ నియోజక వర్గంలోని పోలవరం దెందులూరు శాసనసభా నియోజక వర్గాలలో ఈ రోజున పోలింగు జరిగినది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసుకు కమ్యూనిస్టులకు ముఖాముఖి పోటి. ఉదయం కూడా పోలింగు చురుచుగా సాగినది. మధ్యాహ్నానికి నూటికి 50 వంతులు ఓట్లు పోల్ అయినవి. ఓటర్లు అన్ని పోలింగు కేంద్రాలలో చాల ఉత్సాహంతో ముందుకువచ్చి ఓట్లు వేస్తున్నారు. స్త్రీలు అధిక సంఖ్యలలో రెండెడ్లబళ్లలో పోలింగు కేంద్రాలకు వచ్చారు. కాంగ్రెసుకి మెజారిటీ లభిస్తుందని తెలుస్తున్నది.

ఫిరంగిపురం

గుంటూరు లోక్‌సభ నియోజక వర్గంలోని ఫిరంగిపురం శాసనసభా నియోజక వర్గంలో పోలింగు చాలా చురుకుగా సాగినది. నూటికి 85 వంతులవరకు ఓట్లు పోల్ అయి ఉంటవని వివిధ కేంద్రాలనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కొలది ప్రదేశాలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉన్నచోట్ల పరిస్థితి ఏ విధంగా ఉన్నా మొత్తంమీద కాంగ్రెసుకు పెద్ద మెజారిటీ లభిస్తుందని పలువురి విశ్వాసం.

లోగడ కమ్యూనిస్టు కేంద్రంగా ఉన్న తిక్కిళ్లిపాడులో 105 సంవత్సరాల వయసు కలిగిన వృద్ధురాలు శ్రీమతి ఈశ్వరమ్మ, ఆమె కుమార్తె 75 సంవత్సరాల వయసు కలిగిన శ్రీమతి పిరమ్మ కాంగ్రెసు తరపున ప్రచారం చేసి ఎక్కువ ఓట్లు కాంగ్రెసుకు లభించేటట్లు చేయగలిగారని తెలుస్తున్నది.

క్రైస్తవ మహిళలు ముస్లిమ్ స్త్రీలు పలు కేంద్రాలలో ఊరేగింపు జరుపుతూ పోలింగు కేంద్రాలకు వెళ్లారు.

ఇల్లెందు

ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలోని ఇల్లెందు ద్విసభ్య శాసనసభా నియోజకవర్గంలో పోలింగు చురుకుగా సాగినది.

బంజారాజాతివారు, కోయలు, గోండులు అధిక సంఖ్యలలో ఓట్లు వేశారు. వారు తమతమ దుస్తులు ధరించి మైళ్లు నడిచి పోలింగు కేంద్రాలకు వచ్చారు. స్త్రీలు పసిపిల్లలను ఎత్తుకుని వచ్చారు.

ఇల్లెందులో నువ్వుగు అంగులు పోలింగు కేంద్రాధికారి సహాయంతో తమ ఓట్లు వేశారు.

"కాంగ్రెసు అంటే ఇష్టమే"

కాంగ్రెసు వాదులంటే పరమ అసహ్యం

భోపాల్, మార్చి 7: "కాంగ్రెసు అంటే ఇష్టమే. కాని కాంగ్రెసు వాదులంటే నాకు పరమ అసహ్యం."

ఇది ఒక వోటరు అభిప్రాయం. ఆ సంగతి అతను చిన్న కొగితింపైవ్రాసి కాంగ్రెసు అభ్యర్థి పెట్టెలో వేశారు. ఇది నేడు బయటబడింది.

అభ్యర్థులకు విరాళాలు: చిట్లపేక కట్టలు

కొగితింముక్కలే గాదు. అభ్యర్థులకు విరాళాలుకూడా వోటర్లు ఎంతో ఉత్సాహంలో ఇస్తున్నారు. హిందూ మహాసభ అభ్యర్థి పెట్టెనుంచి ఒక రూపాయినోటు, కమ్యూనిస్టు అభ్యర్థి పెట్టెనుంచి మూడు కానులు దొరికాయి. పేకాటమీద మోజుగల వోటరు ఒకరు ఒక చిట్లపేకకట్ట తీసుకొచ్చి పడేశారు. అదికూడా బయటికి తీశారు.

కోయలు విల్లు అమ్ములతో కేంద్రాలకు వచ్చారు.

కాళహస్తి

చిత్తూరు లోక్‌సభ నియోజకవర్గంలోని కాళహస్తి శాసనసభా నియోజకవర్గంలో పోలింగు చాలమందకొడిగా సాగినది. నూటికి 50 వంతులవరకు ఓట్లు పోల్ అయినవి.

పోలింగు ప్రశాంతంగా జరిగినది. ఇక్కడ కాంగ్రెసుదే మెజారిటీ అని తెలుస్తున్నది.

ఆంధ్రపత్రిక
సచిత్రవారపత్రిక
13-3-57 బుధవారం | 60 పేజీలు వెల 4 అణాలు
ప్రత్యేకాకర్షణ:
విద్యార్థులు ప్రదర్శించదగిన నాటిక
పెళ్లిచూపులు
—కుదిగొండ లింగమూర్తి
వంటింట్లో వందరూపాయల కేసు
—బుడుగు డిటెక్టివ్ ఇడ
చంద్రముఖి (ప్రాచీనగాథ) పి. గణపతిశాస్త్రి
బల్లమచ్చల తెల్లపిల్లి (కథ) కోటమర్తి భ్రమరాంబ
పరిశోధన అవసరం మంత్రాలు, నమ్మకాలు
కలనివచ్చిన అద్భుతం (కథ) నండూరి వికటకవి
పెద్దరికాలు (వనితాలోకం) 'చంద్రాణి'
పెద్దాపేరక్కలు " ఉత్తరాల పిత్తిక
సమయస్ఫూర్తి (కథ) గుంటెపూడి రాజ్యలక్ష్మి
బజ్జాగ్రవాత (కథ) శ్రీరంగం సుందరమ్మ
నీలితెరలు (పీరియల్) అంగర సూర్యారావు
"భాగ్యరేఖ" సినిమా సమీక్ష
ఇంకా న్యూఢిల్లీ లేఖ, ఆకరబుడ్డి, సినిమా, వనితాలోకం వగైరా.

మీ ఆదాయము,
మీ ఆకు రెలువులోనే యున్నది

మీ పొగతోటల పెంపుదల వాతావరణ పరిస్థితులకు లోబడియున్నదా, పొలములో నున్న మంచి ఆకును సరియైన తరుణములో రెలవక, రెలిచిన ఆకును మొరటుతనముగా ఎగుమతి దిగుమతులు, కట్టుబడి వగైరాలు చేసి పెంచగోట్టిన మీకు మీరే నిందాస్పదు లగుదురు.

చాలమంది బ్యారను రైతులు, మంచి ఆకును సరియైన తరుణములో రెలవక పొలములో మిగుల పండబెట్టుదురా, గుల్లాకు, చచ్చాకు, పరువుకు రాని ఆకు తోను జేరళ్లను నింపుచున్నారు.

పరువుకు రాని ఆకు బ్యారనులో సరిగా పండక ఒకటవ నెంబరు పొగాకుగా తయారుకాదు.

మిగుల పండిపోయిన ఆకు బ్యారనులో ఎక్కించిన తుదకు దాగు (మరక) పడి తక్కువ నంబరుగల పొగాకుగానే తయారగును.

సరియైన పరువులో రెలిచిన ఆకు మాత్రమే, నాణ్యముగాను, పెద్ద సంబర్లలోకు పోవు పొగాకుగాను తయారగును.

క్యూరింగులో తయారు కాగల
నంబరు రెలుచునపుడు ఆకు తు
యున్న పరువే నిర్ణయించును

ఇట్లు
పొగాకు పండించు రైతాంగ శ్రేయోభిలాషి.

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు
కంపెనీ లిమిటెడ్
(బ్రిటిష్ దీవులలో స్థాపితమైనది)

"48 సంవత్సరములుగా ఆంధ్రదేశపు పొగాకు రైతులకు తోడ్పడుచున్నది"

నాణ్యమే లాభము: నాణ్యమునే సాధింపుడు,
పరిమాణమును కాదు.

ILT. 15

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambha Prasad.